# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంచిక :02 సంపుటి :179 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 గురువారం సెప్టెంబర్ 18 2025


## నిజాం మెడలు వంచిన
# సర్దార్ పటేల్

దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో
అతి ప్రధాన ఘట్టం

భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది

ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం

తెలంగాణ విమోచన దినోత్సవంలో
కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

2



హైదరాబాద్,సెప్టెంబర్17 ):నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటు-న్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు.



## కేసీఆర్ నాయకత్వంలో
# తెలంగాణలో మళ్లీ
# సంక్షేమ రాజ్యం తెస్తాం

2

-జాతీయ సమైక్యతా దినోత్సవం రోజున కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

-కాంగ్రెస్ ప్రభుత్వానివి నియంతృత్వ పోకడలని తీవ్ర విమర్శ

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణులతో వ్యవహరిస్తోందని, ఈ పోకడలను తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదుర్కోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

## మహిళల అభివృద్ధికి
# కట్టుబడి ఉన్నాం



తెలంగాణ సాయుధ పోరాటం చాలా గొప్పది: ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

-పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

-తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం

2



## ఇకపై కొత్త ఈవీఎం
# బ్యాలెట్ పేపర్లు..

2

### తొలిసారిగా బీహార్ ఎన్నికల్లో అమలు

-ఈవీఎం బ్యాలెట్ పేపర్ల డిజైన్‌లో ఎన్నికల సంఘం మార్పులు

-రంగుల్లో, పెద్ద సైజులో అభ్యర్థుల ఫోటోలు

-బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి కొత్త విధానం అమలు

-ఓటర్ల సౌకర్యార్థం, గందరగోళాన్ని నివారించేందుకు ఈసీ నిర్ణయం

-అసెంబ్లీ ఎన్నికలకు పింక్ రంగు పేపర్ వాడకం

-గత 6 నెలల్లో ఈసీ తెచ్చిన 28 సంస్కరణల్లో ఇదొకటి

## మహిళల ఆరోగ్యానికే
# పెద్దపీట

విశాఖలో 'స్వస్త్ నారీ' కార్యక్రమం... హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు

హెల్త్, వెల్త్, హ్యాపీ ఆంధ్రప్రదేశే మా నినాదం అన్న చంద్రబాబు

మహిళా ఆరోగ్యమే కుటుంబానికి బలమైన పునాది అని ఉద్ఘాటన

ప్రతీ కుటుంబానికీ రూ.2.5 లక్షల ఆరోగ్య బీమా అని ప్రకటన

2

ఆరోగ్యవంతమైన, సంపన్నమైన, సంతోషకరమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే తమ ప్రభుత్వ ధ్యేయం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ప్రజల ఆరోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన స్పష్టం చేశారు. బుధవారం విశాఖపట్నంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగించారు.



## పెరమన వద్ద రోడ్డు
# ప్రమాదం
# దిగ్భ్రాంతికరం:

-నెల్లూరు జిల్లాలో ఘోర ప్రమాదం..

-చిన్నారితో సహా ఏడుగురు దుర్మరణం

-పవన్ తీవ్ర ఆవేదన



2

## తీన్మార్ మల్లన్న
# కొత్త పార్టీ...

-తీన్మార్ మల్లన్న నుంచి కొత్త రాజకీయ పార్టీ ప్రకటన

-'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ)గా నామకరణం

-పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్లన్న

-అధ్యక్షుడిగా మల్లన్న, ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

-ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం

2





2

## నెల్లూరు జిల్లా రోడ్డు ప్రమాదంపై
# సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

# నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్

ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తో భారత్ శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసిందని ప్రశంసించారు. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చామని గర్వాన్ని వ్యక్తం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామని తెలుసుకోవాలని, ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని రాజ్ నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు పల్లెలపై పడి దోచుకున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలపై పడి హత్యలు, అత్యాచారాలు చేశారన్నారు. కర్ణాటక, మహారాష్ట్రలో ముక్తి దివస్ చేసుకుంటే.. ఇక్కడెందుకు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. పేర్లు మార్చి కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలు వేడుకలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. మజ్లిస్‌కు భయపడి చరిత్రను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని చెప్పారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ఎంతో మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఆపరేషన్ పోలోతో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించారని వివరించారు. నిజాం నిరంకుశ పాలన తలచుకుంటే ప్రజల రక్తం మరుగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఉర్దూను ప్రజలపై రుద్దేందుకు నిజాం ప్రయత్నించారన్నారు. బలవంతపు మతమార్పిడులు చేశారని.. మతం మారని వారికి ఎక్కువ పన్నులు వేసి ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఓటు- బ్యాంకు రాజకీయాలతో రాష్ట్ర పాలకులు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటు-లో రాజ్‌నాథ్ సింగ్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పారు. అంతకుముందు అసెంబ్లీ ముందున్న పటేల్ విగ్రహానికి కేంద్రమంత్రులు నివాళి అర్పించారు.

# కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో మళ్లీ సంక్షేమ రాజ్యం తెస్తాం

తెలంగాణ అంటేనే త్యాగాలకు, పోరాటాలకు చిరునామా అని కేటీఆర్ అన్నారు. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా ఆనాడు లక్షలాది మంది పోరాడితే, వేలాది మంది ప్రాణ త్యాగాలు చేశారని గుర్తుచేశారు. ఆ అమరవీరుల స్ఫూర్తితోనే నేటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య, షేక్ బందగీ, రావి నారాయణరెడ్డి వంటి ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి వినమ్రంగా నివాళులర్పించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. గ్రూప్-1 పోస్టుల భర్తీ విషయంలో విఫలమై, నిరసన తెలుపుతున్న విద్యార్థులను అక్రమంగా అరెస్టు చేయించడం దుర్మార్గమని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వారిని పట్టించుకోకుండా, ప్రభుత్వం ఒలింపిక్స్ వంటి ఇతర అంశాలపై దృష్టి సారిస్తోందని ఎద్దేవా చేశారు. ఇలాంటి నియంతృత్వ పోకడలను ఎదుర్కొని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో మళ్లీ సంక్షేమ, రైతు రాజ్యం తీసుకురావడమే లక్ష్యంగా బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17ను కొందరు విమోచనం, మరికొందరు విలీనం అంటున్నారని, కానీ రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్యంలోకి సమైక్యమైన రోజు కాబట్టే తాము 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా పాటిస్తున్నామని ఆయన వివరించారు.

# మహిళల ఆరోగ్యానికే పెద్దపీట

మహిళల ఆరోగ్యానికే పెద్దపీట

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం, తద్వారా రాష్ట్రం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. "మంచి ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించుకోవాలి" అని ఆయన ప్రజలకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'స్వస్త్ నారీ-సశక్త్ పరివార్' కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 13,944 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. "ఈ రోజు నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజుల పాటు ఈ వైద్య శిబిరాలు కొనసాగుతాయి. హైబీపీ, షుగర్, ఓరల్, బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్లతో పాటు టీబీ వంటి వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేస్తారు" అని ఆయన వివరించారు. గైనకాలజీ, ఈఎన్‌టీ, కళ్లు, డెర్మటాలజీ, సైకియాట్రీ వంటి స్పెషలిస్ట్ వైద్యుల సేవలు ఈ క్యాంపుల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ప్రజారోగ్యానికి భరోసా

ప్రజారోగ్య పరిరక్షణ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఈ ఏడాది ఆరోగ్య రంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్లు ఖర్చు చేస్తోంది. వైద్య ఖర్చులు పెరిగిపోయిన ఈ రోజుల్లో, పేదలకు అండగా నిలిచేందుకు యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకొచ్చాం" అని అన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడే పేదల కోసం ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకు అయ్యే చికిత్స ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. టాటా, గేట్స్ ఫౌండేషన్ సహకారంతో 'ప్రాజెక్ట్ సంజీవని' ద్వారా ప్రతి ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

మహిళాభ్యున్నతే లక్ష్యం

మహిళల సంక్షేమానికి, ఆర్థిక సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. "తల్లికి వందనం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల దీపం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకాలను అమలు చేస్తున్నాం. డ్వాక్రా, మెప్మా సంఘాల ద్వారా మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చాం" అని ఆయన పేర్కొన్నారు. డ్వాక్రా మహిళల పొదుపు రూ.20 వేల కోట్లు దాటిందని, వారి రుణాల చెల్లింపులో క్రమశిక్షణ అద్భుతమని ప్రశంసించారు. లక్ష మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పిస్తే, ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారని గుర్తుచేశారు.

ప్రధాని మోదీ పాలనపై ప్రశంసలు

ఈ కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజున జరగడం సంతోషంగా ఉందని చంద్రబాబు అన్నారు. "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యంపై ప్రధాని మోదీ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా దేశానికి సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని తెలిపారు. మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలోనే భారత్ ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, 2047 నాటికి నంబర్ వన్ స్థానానికి చేరుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ దేశానికి సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు.

విశాఖపై వరాల జల్లు

విశాఖ నగర ప్రజల స్ఫూర్తిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. "హుద్‌హుద్ తుఫాను సమయంలో విశాఖ వాసులు చూపిన చొరవ, సేవాభావాన్ని ఎప్పటికీ మరువలేను. విశాఖ దేశంలోనే అత్యుత్తమ నగరం, మహిళలకు అత్యంత సురక్షితమైన ప్రాంతం" అని ఆయన అన్నారు. త్వరలోనే నగరానికి గూగుల్ సంస్థ రాబోతోందని, భవిష్యత్తులో విశాఖను దేశంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే తెలంగాణ సాయుధ పోరాటం ఒక గొప్ప మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ తెలంగాణ ఉద్యమ చరిత్ర, మహిళల పాత్ర, అభివృద్ధి లక్ష్యాలపై మాట్లాడారు.

**మహిళల పాత్ర అపూర్వం - కోటి మందిని కోటీశ్వరులు చేస్తాం**

తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర మరువలేనిదని గుర్తుచేస్తూ, "మహిళల అభివృద్ధికి మేం అండగా నిలుస్తాం. కోటి మందిని కోటీశ్వరులుగా చేయడం మా లక్ష్యం" అని సీఎం రేవంత్ తెలిపారు. తెలంగాణను స్వేచ్ఛ, సమానత్వంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు.

**విద్య, క్రీడలకు ప్రాధాన్యం - యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి నిధులపై ఫోకస్**

విద్య మాత్రమే భవిష్యత్తుకు దారి చూపే మార్గమని, అందుకే ప్రపంచ స్థాయి విద్యా అవకాశాల కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెడుతోందన్నారు. యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి అయ్యే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం నుంచి మినహాయించాలని కేంద్రాన్ని కోరారు. క్రీడల అభివృద్ధికీ అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు.

**రైతులకు న్యాయం -బీసీలకు 42శాతం రిజర్వేషన్**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లో జమవుతున్నాయని సీఎం తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు ఆమోదించి, ఇప్పుడు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్నామని వెల్లడించారు. కృష్ణా, గోదావరి నదుల జలాల్లో తెలంగాణ వాటాకు సంబంధించి రాజీపడేది లేదని స్పష్టం చేసిన సీఎం, "మన వాటా కోసం న్యాయపోరాటం కొనసాగుతోంది. ఇది తెలంగాణ ప్రజల హక్కు" అని అన్నారు.

**హైదరాబాద్ అభివృద్ధిపై విశేష దృష్టి - మూసీ ప్రక్షాళనకు డిసెంబరులో శ్రీకారం**

హైదరాబాద్‌ను గేట్ ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేసి, పరివాహక ప్రజలకు మెరుగైన జీవితం కల్పించనున్నామని, ప్రపంచ స్థాయి నిర్మాణాలతో మూసీని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికను వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు డిసెంబర్‌లో శ్రీకారం చుడతామన్నారు. 30 వేల ఎకరాల్లో "ఫ్యూచర్ సిటీ" నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అయితే కొందరు దీనికి అడ్డంకులు సృష్టిస్తున్నారని, ప్రజలే వారికి బుద్ధి చెప్పాలని రేవంత్ కోరారు.

# నెల్లూరు జిల్లా రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

నెల్లూరు జిల్లాలో పెను విషాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఓ టిప్పర్ లారీ అదుపుతప్పి కారును ఢీకొట్టడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఈ దుర్ఘటనలో ఓ చిన్నారి కూడా మృత్యువాత పడటం అందరినీ కలచివేస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే, సంగం మండలం పెరమన సమీపంలోని జాతీయ రహదారిపై బుధవారం ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాణికులతో వెళ్తున్న కారును ఎదురుగా వస్తున్న టిప్పర్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జు అయింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు మృతి చెందినట్లు సమాచారం. మృతుల్లో ఓ చిన్నారి కూడా ఉండటంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘోర ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. నెల్లూరు జిల్లాలో జరిగిన ఈ దుర్ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణకే స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ -వైద్యాధికారి తేజశ్విని

తంబళ్లపల్లి- సెప్టెంబర్ 17:మహిళలకు మెరుగైన వైద్య సేవలు,ఆరోగ్య పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్(ఆరోగ్యవంతమైన మహిళ-శక్తి వంతమైన కుటుంబం)కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తంబళ్లపల్లి ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి తేజశ్విని అన్నారు. బుధవారం ఆసుపత్రిలో వైద్యులు విక్రాంత్ రెడ్డితో కలసి స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళలు, చిన్న పిల్లలకు పలు రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసారు.వైద్యాధికారిణి తేజస్విని మాట్లాడుతూ..ఈ కార్యక్రమం నేటి నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకూ నిర్వహిస్తామన్నారు.మహిళలలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగిన వైద్య సేవలు అందిస్తారన్నారు.మహిళలు, చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యులు, హెడ్ నర్సు లిటిల్ ఫ్లవర్ గ్లోరీ, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఇకపై కొత్త ఈవీఎం బ్యాలెట్ పేపర్లు..

దేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మరో కీలక సంస్కరణకు శ్రీకారం చుట్టింది. ఓటర్లకు మరింత స్పష్టమైన, సౌకర్యవంతమైన ఓటింగ్ అనుభవాన్ని అందించే లక్ష్యంతో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) బ్యాలెట్ పేపర్ల డిజైన్, ముద్రణలో పలు మార్పులు చేస్తూ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నూతన విధానాన్ని తొలిసారిగా బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది.

**ఓటర్ల సౌకర్యమే ప్రధాన లక్ష్యం**

ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఇక మీదట ఈవీఎంపై ఉండే బ్యాలెట్ పేపర్‌పై అభ్యర్థుల ఫోటోలు రంగుల్లో, మరింత పెద్దవిగా కనిపించనున్నాయి. ఫోటో కోసం కేటాయించిన స్థలంలో మూడు వంతుల భాగాన్ని ఆక్రమించేలా వీటిని ముద్రిస్తారు. దీనివల్ల ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థిని సులభంగా గుర్తించేందుకు వీలవుతుంది. అభ్యర్థుల పేర్లను కూడా పెద్ద అక్షరాలతో, ఒకే రకమైన ఫాంట్‌లో ముద్రించడం ద్వారా చదవడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోనున్నారు. ముఖ్యంగా వృద్ధులు, దృష్టి సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఈ మార్పులు ఎంతగానో ఉపయోగపడతాయని భావిస్తున్నారు.

**నాణ్యత, స్పష్టతకు పెద్దపీట**

బ్యాలెట్ పేపర్ల నాణ్యత విషయంలో కూడా ఈసీ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఈ పేపర్ల కోసం 70 జీఎస్ఎం నాణ్యత కలిగిన కాగితాన్ని ఉపయోగించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేకంగా పింక్ రంగు పేపర్‌ను వాడాలని ఈసీ నిర్దేశించింది. దీనికి నిర్దిష్టమైన ఆర్‌జీబీ విలువలను కూడా కేటాయించింది. అంతేకాకుండా, అభ్యర్థుల సీరియల్ నంబర్లను అంతర్జాతీయ అంకెల రూపంలోనే (1, 2, 3...) ముద్రిస్తారు. ఈ మార్పులన్నీ ఓటింగ్ ప్రక్రియలో స్థిరత్వాన్ని తీసుకురావడంతో పాటు ఓటర్లలో ఎలాంటి గందరగోళానికి తావులేకుండా చేస్తాయని అధికారులు తెలిపారు.

**సంస్కరణల్లో భాగంగానే ఈ మార్పులు**

ఓటర్ల సౌలభ్యాన్ని పెంచేందుకు, ఎన్నికల ప్రక్రియను మరింత సరళతరం చేసేందుకు గత ఆరు నెలల్లో తాము చేపట్టిన 28 సంస్కరణల్లో ఇదొక భాగమని ఎన్నికల సంఘం ఓ ప్రకటనలో పేర్కొంది. "ఈ అప్‌గ్రేడెడ్ ఈవీఎం బ్యాలెట్ పేపర్లను బీహార్‌తో ప్రారంభించి, రాబోయే అన్ని ఎన్నికల్లో ఉపయోగిస్తాం" అని ఈసీ వెల్లడించింది

# పెరమన వద్ద రోడ్డు ప్రమాదం దిగ్భ్రాంతికరం:

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెరమన వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న టిప్పర్ లారీ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మృతుల్లో ఒక చిన్నారి కూడా ఉండటం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై ఆయన బుధవారం ఓ ప్రకటన ద్వారా స్పందించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులు తనకు వివరించారని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. రాష్ట్రంలో ఇసుక, కంకర రవాణా చేసే వాహనాల వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. "ఇసుక, కంకర తరలించే వాహనాలు మితిమీరిన వేగంతో, రాంగ్ రూట్లలో వెళుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాహనాలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలి" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన సూచించారు.

# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ...

తెలంగాణ రాజకీయ యవనికపై మరో కొత్త పార్టీ ఆవిర్భవించింది. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ సొంతంగా రాజకీయ పార్టీని స్థాపించారు. 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ' (టీఆర్పీ) పేరుతో తమ పార్టీని ప్రజల ముందుకు తీసుకొచ్చినట్టు ఆయన అధికారికంగా ప్రకటించారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఉన్న తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను కూడా తీన్మార్ మల్లన్న ఆవిష్కరించారు. ఎరుపు, ఆకుపచ్చ రంగుల కలయికతో ఈ జెండాను రూపొందించారు. పార్టీ స్థాపనతో పాటు, కీలకమైన రాష్ట్ర కార్యవర్గాన్ని కూడా ఆయన ప్రకటించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా తీన్మార్ మల్లన్న బాధ్యతలు చేపట్టనున్నారు. పార్టీ కార్యకలాపాలను ముందుకు నడిపించేందుకు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా మాదం రజినీ కుమార్ యాదవ్, సూదగాని హరిశంకర్ గౌడ్‌లను నియమించారు. అలాగే, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి అవకాశం కల్పించారు. వట్టే జానయ్య యాదవ్, సంగెం సూర్యారావు, పల్లెబోయిన అశోక్ యాదవ్, జ్యోతి పండల్‌లను ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నట్టు మల్లన్న వెల్లడించారు. త్వరలోనే పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మిగిలిన విభాగాలకు సంబంధించిన కార్యవర్గాలను కూడా త్వరలోనే ప్రకటిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము ప్రారంభించిన బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితీష్ రెడ్డి..

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): మహిళల ఆరోగ్యము సమాజానికి భద్రత ఈరోజు అనగా 17/ 9 /2025వ తేదీన బద్వేల్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి లో గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు కానుకగా స్వస్థ నారి స్వశక్తి పరి వార అభయం మహిళల ఆరోగ్యము కోసము తొట్టిగారిపల్లి మెగా వైద్య శిబిరము ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమంలోబద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గౌరవనీయులైన రితీష్ కుమార్ రెడ్డి ప్రారంభోత్సవం చేసినారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గౌరవనీయులైన భారత దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి బర్త్ డే సందర్భంగా ఆరోగ్య సేవలు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండవ తారీకు వరకు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము విలేజి హెల్త్ క్లినిక్ నందు మరియు గ్రామాల నందు నిర్వహించి క్యాన్సర్ కు సంబంధించిన ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉన్నదని వైద్యాధికారులకు తెలియజేయడమైనది ఈ కార్యక్రమం నంద నిపుణులైన డాక్టర్ల ద్వారా స్త్రీ వ్యాధి నిపుణులు,చిన్నపిల్లల వ్యాధి నిపుణులు జనరల్ మెడిసిన్ మరియు కంటి పరీక్షలు మొదలగు ఆరోగ్య సేవలు అందించి ప్రజల్లో రక్తహీనత పైన క్షయ వ్యాధి పైన చికిత్స గర్భిణి స్త్రీలు ప్రస్తుత పరీక్షలు మరియు చిన్నపిల్లల వ్యాధి నిరోధక టీకాలు నీ ఎన్టీఆర్ వైద్య పరీక్షలు మొదలగు కార్యక్రమాల పైన ప్రజలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనదని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడమైనది, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టికారులలో ఏర్పాటుచేసిన ప్రతిష్టాలను సందర్శించి సలహా సరైన సలహాలు సూచనలు

మరియు ఆరోగ్య విద్య స్టాల్స్ మరియు పోషకాహార స్టాల్స్ నమోదు పీఎంజేవై కార్డు డౌన్లోడ్ చేయడం మరియు సంక్రమణ అసంకరణ వ్యాధులపై స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం అయినది ఈ కార్యక్రమం నందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రితీష్ కుమార్ రెడ్డి మరియు భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధులు రామ సుబ్బారెడ్డి మరియు కూటమి ప్రజాప్రతినిధులు స్థానిక మండల తాసిల్దారు మండల ప్రజా పరిషత్ అధికారిని మున్సిపల్ కమిషనర్ మరియు అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిబాబు, వైద్యాధికారులు డాక్టర్ జి రాజేష్ కుమార్ డాక్టర్ వి సుబ్బారెడ్డి సంజీవిని హాస్పిటల్ వెంకట సుమన్ డాక్టర్ సరస్వతి డాక్టర్ జె వినయ్ కుమార్ మరియు కంటి వైద్య నిపుణులు చిన్నపిల్ల వ్యాధులు నిపుణులు



డాక్టర్ వెంకట సుమన్ శ్రీ వ్యాధిని పనులు మరియు తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు బద్వేల్ సబ్మిట్ ఆఫీసర్ అధికారి టి నరసింహ రెడ్డి పాల్గొని దోమల ద్వారా వచ్చు అంటు వ్యాధుల పైనఅవగాహన కల్పించడం అయినది డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభో ప్రసాద్,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య క్షయ వ్యాధి సూపర్వైజర్ ప్రసాద్ భారతి విలేజ్ హెల్త్ క్లినిక్స్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కీతక జనని వ్యాధులు నివారణ పాల్గొన్న సిబ్బంది అయినా జనార్దన్ రావు శ్రీరాములయ్య వెంకటసుబ్బయ్య ఆశా కార్యకర్తలు పాల్గొనడం అయినది.



## దసరా పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు డా. కొండపల్లి చిన్న సుబ్బారావు..

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): బద్వేల్ పట్టణంలోని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిశాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రటరీ ఉరిమి శ్రీనివాసులు మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈరోజు శ్రీ మత్కన్య కా పరమేశ్వరిదేవి శరన్నవరాత్ర మహోత్సవం, ఉత్సవాల ప్రత్యేక పుస్తకాలను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ22-09-25-నుండి మూడవ తేదీ వరకు దసరా ఉత్సవాలను గతంలో ఎన్నడూ లేని విధంగా అంగరంగ వైభవంగానిర్వహిస్తున్నామని వారు తెలిపారు అనంతరం బద్వేల్ ప్రింటర్ ఎలక్ట్రానిక్ మీడియా వారినీ పిలిచి వారికి పుస్తకాలను పంపిణీ చేశారు కార్యక్రమంలో ట్రెజరర్ భూపాలం నాగరాజారావు, ఉపాధ్యక్షులు చాటకొండు సత్యనారాయణ ప్రసాద్, దర్శి సుబ్బరాజా, యాదాల కృష్ణమూర్తి, జూటూరు నాగరాజా, జాయింట్ సెక్రటరీలు దిండుకుర్తి సుబ్బరాయుడు, బెస్తమల్ల సునీల్ కుమార్, తుమ్మలపెంట వెంకటసుబ్బయ్య, సగల రాధాకృష్ణమూర్తి, గుబ్బ వెంకటేశ్వర్లు, కొండపల్లి సుభాష్ కుమార్, తోపాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## మహిళల ఆరోగ్యమే మా లక్ష్యం శాసనసభ్యులు రోషన్ కుమార్

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ):చింతలపూడి నియోజక వర్గంలో స్త్రీల ఆరోగ్యంపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని శాసనసభ్యులు కుమార్ పేర్కొన్నారు బుధవారం నియోజవర్గంలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరిగే స్వస్థ నారి సషక్ట్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ%శ్రీ% మహిళలు గర్భిణీలు , యుక్తా వయసు బాలికల వైద్య పరీక్షలు తొలిదశలోనే వ్యాధిని గుర్తించడం ఆరోగ్యకరమైన జీవన శైలి అలవర్చడం తదితర అంశాలతో కూడిన ఈ కార్యక్రమం నేటి నుండి అక్టోబర్ 2 వరకు అన్ని గ్రామాల్లో శిబిరాలు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు ప్రజలు ఈ మహిళా ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చే సుకొని వారి ఆరోగ్యానికి మరియు కుటుంబ ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలి అన్నారు.

## శాసనసభ్యులకు అడుగడుగునా పూలాభిషేకంతో స్వాగతం పలికిన మహిళలు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):
ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురంలో జడ్పీ నిధులు 8 లక్షలతో నిర్మించిన నూతన అంగన్వాడీ బిల్డింగ్ మరియు 5 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించిన శాసనసభ్యులు శ్రీ మరియు జడ్పీ చైర్పర్సన్ గంట పద్మశ్రీ శ్రీనివాసపురం ప్రజలు ఎప్పటినుంచో అంగన్వాడీ బిల్డింగ్ లేక సిసి రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జడ్పీ నిధులతో జడ్పీ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ నిధులు సమకూర్చడంతో ,ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సహకారంతో ఈ బిల్డింగ్ ని నిర్మించగలిగామని, సిసి రోడ్డును వేయించ గలిగామని అందుకు ప్రజలందరూ తరపున జడ్పీ చైర్పర్సన్ మరియు శాసనసభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేసిన జడ్పిటిసి పోల్నాటి బాబ్జి, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది కాంట్రాక్టర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు







## రక్తదాన శిబిరం ప్రారంభించిన గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ):
భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ సెంటర్ విద్యార్థుల ఆధ్వర్యంలో, విజయ బ్లడ్ బ్యాంక్ నిర్వహణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ప్రారంభించారు. ఇరవై అయిదు మంది రక్త దానం చేశారు. మరో ఇరవై అయిదు మంది అవసరమైనప్పుడు వచ్చి ఇవ్వడానికి పేర్లు నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిర సేవా కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. రక్తదాన శిబిరాల ద్వారా ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. గురు రాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ విద్యార్థులు సంవత్సరంలో వివిధ సందర్భాలలో రక్తదాన శిబిరాలలో రక్తదానం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నంద్యాలలో అన్ని రకాల స్పెషాలిటీ,సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రభుత్వ రంగంలో,ప్రైవేటు రంగంలో అందిస్తున్న నేపథ్యంలో నిత్యం చాలా మంది రోగులకు రక్తం ఇవ్వవలసిన అవసరం ఏర్పడుతున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు కోచింగ్ సెంటర్ ఏ.వో. సాయి శ్రీధర్,శ్రీ గురురాజా స్కూలు కోఆర్డినేటర్ రామలింగం, ఆది కేశవరెడ్డి,రక్తదాన శిబిరాల నిర్వాహకుడు దాదా,విజయ బ్లడ్ బ్యాంక్ ఉద్యోగులు శిరీషా, భరత్, శివ కృష్ణ పాల్గొన్నారు.

## కుక్క కాటుకు ముగ్గురు ఆసుపత్రి పాలు

ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా చింతలపూడి లో కుక్కల బెడద ఎక్కువైంది. పలుమార్లు కుక్కలను నిరోధించవలసినదిగా అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం శూన్యం. గతంలో ముగ్గురిని కుక్క కరిచి ఆసుపత్రి పాలైన ఘటన మరువకముందే ఈరోజు ఉదయం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆవరణలో కుక్కకాటుకు బలైన సంఘటన మనం చూసాం. విద్యార్థులను కరిచే ప్రయత్నం చేయగా అక్కడే ఉన్న ఒక పేరెంట్ అడ్డుకోవటంతో అతనిపై తెగబడి కరిచింది. అలాగే పారిపోయే క్రమంలో ఒక ట్రాక్టర్ డ్రైవర్ను, ఫౌండ్రి వెల్డర్ ను కరిచింది. చింతలపూడి రోడ్లపై కుక్కలు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రయాణికులను కరుస్తున్నాయని మొరపెట్టుకున్నప్పటికీ ప్రజల మొర ఆలకించని అధికారులు. ఇలా ఎంతమంది కుక్కల బారిన పడి ఆసుపత్రి బెడ్లు ఎక్కుతారు అని ప్రజల ప్రశ్న? శునక ప్రేమికులు వాటిని సుదూర తీరాలకు తీసుకొని వెళ్లాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కను సంహరిస్తే వచ్చి వారిపై కేసులు పెట్టె ఫారెస్ట్ అధికారులు, మరి కుక్కల వలన మరణ శయ్య పైకి వెళుతున్న దృశ్యాలు వారికి కనిపించట్లేదా అనేది ప్రశ్న. పోలీస్, ఫారెస్ట్, మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకొని కుక్కలను అటవీ ప్రాంతాలకు తరలించాలని ప్రజలు కోరుచున్నారు. కనీసం ఈ పనైనా చేయండి అధికారులారా!



## భారత్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు...

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్):17 /9 /2025 సంవత్సరం మాన్యశ్రీ ప్రధానమంత్రి భారత ప్రధాన మంత్రినరేంద్ర దామోదర్ దాస్ మోడీ పుట్టినరోజు సందర్భంగా బద్వేల్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బర్త్డే కేక్ కట్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బద్వేల్ టౌన్ అధ్యక్షులు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్ మాట్లాడుతూ మన ప్రధానమంత్రి 75 వ సంవత్సరం పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది గరీబ్ కళ్యాణ్ యోజన యోజన దగ్గర నుండి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం వరకు మన ఆంధ్రప్రదేశ్లో 86 పథకాలు పైగా రాష్ట్రంలో అమలు అవుతున్నాయని మనదేశంలోనే కాకుండా విదేశాలలో కూడా విశ్వ గురువుగా ప్రఖ్యాతిగాంచినటువంటి మన మోడీ గారికి జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో తెలియజేశారు ఈ కార్యక్రమంలో బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతుబోయిన సుబ్బరాయుడు గారు సుంకర తిరుపతి కార్యదర్శి కొలిశెట్టి రమణయ్య గారు కుప్పల నరసింహులు గారు తుడిమెల్ల వీరలక్ష్మి ధర్మశెట్టి శ్రీలక్ష్మి అశోక్ రెడ్డి గారు బంకా సుబ్బరాయుడు మద్దిశెట్టి ప్రసాద్ రాయల్ రూరల్ అధ్యక్షుడు నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి గారు బడబాగ్ని చంద్రశేఖర్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బద్వేల్ భారతీయ జనతా పార్టీ కమిటీ ద్వారా స్వాముల వారి సన్నిధిలో శ్రీ దామోదర్ దాస్ నరేంద్ర మోడీ గారికి 75వ పుట్టినరోజు సందర్భంగా స్వాముల వారి సన్నిధిలో ఆయన నిండు నూరేళ్లు ఆయుష్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని భారత దేశ ప్రజలను కాపాడే దానికి ఆయన ఎప్పుడూ సన్నద్ధంగా ఉంటారు కాబట్టి ఆయన పేరుపైన అర్చన కార్యక్రమం చేయించడం జరిగినది..



## విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయి:

### -బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య.




నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్ ): శ్రీ విరాట్ విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగ్గయ్య మాట్లాడుతూ...విశ్వకర్మ వల్లే చేతివృత్తులు అభివృద్ధి చెందాయని కత్తి, సుత్తి, కొడవలి లాంటి చేతి వృత్తుల పరికరాలు విశ్వకర్మ తయారు చేశారని, ఎన్నో దేవతా విగ్రహాలకు రూపాన్ని ప్రపంచానికి విశ్వకర్మ ఇచ్చారన్నారు. నేడు ఆయన జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం ప్రతి ఒక్కరు ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేతివృత్తుల వారికి అనేక రకాల పథకాలు ప్రవేశపెడుతున్నారని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలన్నారు. చేతి వృత్తుల వారి సాంప్రదాయ హస్త కళా నైపుణ్యాల పెంపునకు, వారిని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం తీసుకొచ్చిందన్నారు. ఇందులో చేతి వృత్తుల వారికి ఆర్థిక సహాయం అందించేందుకు బ్యాంకులు కూడా ముందుకు వస్తున్నాయని ఇవన్నీ చేతివృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి ముందు ముఖ్య అతిథులు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో సుభాకర్, డోన్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఓబులేసు, బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లాలోని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన దేశ ప్రధానమంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయంన్యూస్):
ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్నం తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ మరియు జడ్పీ ఛైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ , కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా జరిగిన ప్రధాన మంత్రివర్యుల జన్మదిన వేడుకలు, ముందుగా జన్మదిన కేకు ను కట్ చేసి బిజెపి నాయకులు కొప్పాక శ్రీనివాసరావు గారికి అందించడం జరిగింది, కార్యక్రమం అనంతరం అందరూ కలిసి మిఠాయిలు పంచుకుని దేశ ప్రధాని నరేంద్ర మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# చినుకు పడితే చిత్తడే



నల్లచెరువు, మండలం రిపోర్టర్ – మాలిక్ బాషా, సెప్టెంబర్ 17(శుభోదయం న్యూస్) : మండల కేంద్రం నల్లచెరువులో పారిశుద్ధం పడకేసింది.చిన్న చినుకు పడితే వీధులు మొత్తం చెరువులను తలపిస్తున్నాయి. ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన పాలకులు మారిన మండల కేంద్రంలో పలువిధులు అభివృద్ధికి ఆమడ దూరంలో కనిపిస్తున్నాయి.వీధులలోని ప్రజలు ఇంటి నుండి బయటకు రావాలన్న బయట నుండి ఇంట్లోకి వెళ్లాలని మోకాళ్ళ లోతు నీటిలో నడుస్తూ వెళ్లాల్సిన దినదుస్థితి ఏర్పడుతోంది.చిన్న చినుకు పడితే చిత్తడిగా మారి చెరువులను తలపించేలా మండల కేంద్రం నల్లచెరువులో పలు వీధులు దర్శన మిస్తున్నాయి. దీంతో ఎక్కడపడితే అక్కడ వీధులలో నీరు నిల్వ ఉండిపోవడంతో వాటిపై వాలే దోమల కారణంగా కాలనీవాసులు అనేక రోగాల బారిన పడుతున్నారు.దీని కారణంగా వీధులలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం.ఈ వీధులను పట్టించుకునే నాధుడే కరువయ్యారని వీధులలోని ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలోని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు,బీసీ కాలనీలో పలు వీధులు, పంచాయతీ కార్యాలయం వీధుల పరిస్థితి మరి అద్వానంగా తయారయింది.వర్షం పడితే అటువైపు వెళ్లాలంటే బురదలో నడుచుకుంటూ వెళ్లాల్సినపరిస్థితి దాపరిస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు.గత ప్రభుత్వంలో పాలకుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికీ వారు పట్టించుకున్న పాపాన పోలేదని వీధులలోనిప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కొద్దిపాటి వర్షానికే వీధులు మొత్తం జలమయమై చెరువులను తలపిస్తూ ఉంటున్నాయని వాపోతున్నారు.దీంతో ఇళ్లల్లోకి వెళ్లాలన్నా,ఇంటి నుండి బయటకు రావాలన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వర్షపు నీరు వీధులలో నిల్వ ఉండిపోవడంతో వాటిపై వాలే దోమల కారణంగా అనేక అంటువ్యాధుల బారిన పడుతున్నామని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రహదారిలోనీ గోతులలో నీరు నిల్వ ఉండటంతో గోతులు కనిపించక గోతులలో పడి గాయాల పాలు అవ్వాల్సిన పరిస్థితి దాపరిస్తోందని తీవ్ర ఆవేదన చెందుతున్నారు.పంచాయతీ కార్యాలయం వెనుక వీధిలో పరిస్థితి మరి అద్వానంగా తయారైందని వీధి ప్రజలు ఆవేదన చెందుతున్నారు.చిన్నపిల్లలను స్కూలుకు పంపడానికి కూడా దారి లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చిన్న తేలికపాటి వర్షానికి నీరు మొత్తం నిల్వ ఉండిపోయి మోకాళ్ళలోతు నీటిలో నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి వస్తోందని వాపోతున్నారు.గత ప్రభుత్వంలో అధికారులు,ప్రజాప్రతినిధులు రాజకీయ పార్టీలకు అనుకూలంగా ఉండే చోటు మాత్రమే అవసరం లేకపోయినా రోడ్లు వేసి అవసరం ఉన్నచోట వదిలేసారని వాపోయారు.ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ తమ గోడును పట్టించుకునే నాధుడే కరువయ్యారని వీధుల ప్రజలు పాలకులపై అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వస్థనారి స్వశక్తి పరివార కార్యక్రమంలో వైద్య పరీక్షలు



ఏలూరు జిల్లా ప్రతినిధి –ప్రసాద్ (శుభోదయం న్యూస్):
పిహెచ్సి ఎర్రగుంటపల్లి పరిధిలోని రేచర్ల మరియు పాత చింతలపూడి సచివాలయము నందు ఈరోజు స్వస్థనారి స్వసక్తి పరివార అభియాన్ ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలకు రక్తపోటు మధుమేహం నోటి క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాసయ క్యాన్సర్ పోషణ అభియాన్ తల్లి బిడ్డల సేవలు వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు కిశోర బాలబాలికిల ఆరోగ్య పరీక్షలు క్షయ వ్యాధి స్క్రీనింగ్ మానసిక వైద్య సేవలు మరియు ఆయుస్సేవలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 350 మందికి పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమైనది డాక్టర్ కే నరేష్ డాక్టర్ గీత మరియు పీహెచ్సీలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు టిడిపి నాయకులు రేచర్ల గ్రామ శిబిరము నందు కంచర్ల శ్రీనివాస్ రావు తాటిపర్తి శ్రీనివాసరావు పుసునూరి సుబ్బారావ కొం కొండ శివరామకృష్ణ సర్పంచి చింతలపూడి మండల పరిస్థితి అభివృద్ధి అధికారి శ్రీమతి కామేశ్వరి మరియు మండల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ బి రాంబాబు ఆరోగ్య విస్తరణ అధికారి పి శ్రీనివాసరావు అంగన్వాడి సిబ్బంది ఉమ్మడి రాజారావు హెల్త్ అసిస్టెంట్అందరూ పాల్గొన్నారు.

## జనసేన నాయకుడిని వరించిన సొసైటీ చైర్మన్ పదవి

చాట్రాయి, మండల రిపోర్టర్ చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చాట్రాయి మండలం లో బూరుగు గూడెం సొసైటీ చైర్మన్ గా జనసేన పార్టీ నాయకులు వెల్లంకి రాంబాబు ప్రమాణ స్వీకారం చేశారు టిడిపి, త్రిసభ్య కమిటీ డైరెక్టర్లుగా తేలూరి శేఖర్, కాలసాని సూర్యనారాయణ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది వెల్లంకి రాంబాబు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన నూజివీడు నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి కి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి నాదెండ్ల మనోహర్ కి నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త జనసేన నాయకులు భర్మ ఫణి బాబు కి కృతజ్ఞతలు



తెలియజేస్తూ సొసైటీ అభివృద్ధి కొరకు కృషి చేస్తాన రైతులకి సేవ చేసే అదృష్టాన్ని కలిగించిన కుటమి నాయకులకి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చాట్రాయి మండలం పిఏసి చైర్మన్ లు మోరంపూడి శ్రీను , కట్టా దుర్గా , తుమ్మల రామ్మోహన్ రావు , టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, మందపాటి బసవ రెడ్డి , టిడిపి మండల అధ్యక్షులు ఇజ్జి గాని వెంకటేష్ రావు , కందుల కృష్ణ ఎక్స్ ఎంపీపీ, మండలం ఉపాధ్యక్షులు జనసేన తుమ్మల జగన్, వెల్లంకి శ్రీమన్నారాయణ, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు దశరథ రామరాజు , భూరుగూడెం సొసైటీ సీఈవో సీతారాములు , బోనాల లక్ష్మణరావు , తుమ్మల కరుణాకరు రాంబాబు సురేష్ అవినాష్ కోటేశ్వరావు రాజేష్ శోభన్ బాబు చెన్నారావు, రవి, చిలుకుబత్తుల సత్యనారాయణ, అండ శ్రీను గారు, కుప్పాల శ్రీనుగారు, నెల్లూరు శ్రీను, మండ ప్రసాదు, మండల శ్రీరామ్ మూర్తి, గోవర్ధన్ రెడ్డి, కేశవరావు, నారపల్లి బుచ్చయ్య, కాల్సాని వెంకటేశ్వరరావు,,రైతులు నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రం వద్ద ఈ పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పతకాలు వర్తిస్తాయి

చాట్రాయి మండల ప్రతినిధి చంద్రశేఖర్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా చాట్రాయి మండలం లోని అందరు రైతులు కచ్చితంగా మీరు పండించే అన్ని పంటలు కూడా మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం వద్ద ఈ పంట నందు పంటల వారీగా పేరును నమోదు చేసుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయాధి కారి
బి శివశంకర్ బుదవారం పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ పంట నందు నమోదు చేసుకొనిన యెడల ఆ రైతులకు ప్రభుత్వం కల్పించే అన్ని రకాల పథకాలు వర్తిస్తాయనీ, ప్రభుత్వం కల్పించే ధాన్యం కొనుగోలుకు గరిష్ట ఎంఎస్ పి, ఇన్సూరెన్స్ మరియు అధిక వర్షాల వల్ల పంట నష్టం జరిగినప్పుడు, వ్యవసాయయాంత్రీకరణ మొదలగు పథకము లకు లబ్ధిదారులుగా గుర్తించటం జరుగు తుందిని అన్నారు.ప్రస్తుతం కురిసిన అధిక వర్షాలకు ఎక్కువగా ఉన్న నీటిని బయటకి పంపించాలనీ,అధిక వర్షాలు కురిసి, ఉదయం వేళ్ళల్లో మంచు ఎక్కువగా కురిసినప్పుడు అగ్గి తెగులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అగ్గి తెగులను రైతులు కండె ఆకారంలో తుప్పు పట్టిన మచ్చలు ఉండడం గమనించాలన్నారు. కణుపుల వద్ద కణ జాలం కుళ్ళి నల్లగా మారి చివరగా పిలకల కు తెగులు ఆశించిన ప్రదేశం వద్ద పిలక విరిగి కిందకువాలిపోతుందనీ,మొదటగా గట్టుమీద ఉండే గడ్డి జాతి మొక్క లనునిర్మూలించాలని తెలిపారు.అగ్గి తెగులు నియంత్రణకు యూరియాని ఎక్కువగా వాడ కూడదన్నారు.ట్రై సైక్లోజోల్ 75% మందును ఒక లీటర్ నీట్ కు 0.6 గ్రాములు చొప్పున లేదా ఇసో ప్రోతయోలాన్ 40% మందును 1.5 మిల్లీ లీటరు



ఒక లీటర్ నీటి కి కలిపి పిచికారి చేయా లనీ, ఇంకా పాము పొడ తెగుళ్ళ, పొడ తెగు లు,మచ్చ తెగుళ్ల కు మాంకోజేబ్ 2.5 గ్రాము లు లేదా కార్బన్డిజం 1 గ్రాము లేదా ప్రోపికోనోజోల్ 1 మి. లీ లేదాహేక్సాకొనజల్ 5% ఈసి 2 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకున్న యెడల మనము తెగుళ్లను నివారించు కోవచ్చునని బి శివ శంకర్ తెలిపారు.

## అంతర్జాతీయ శ్రీ గ్రంధం చెట్లు స్మగ్లింగు ముఠాను అరెస్టు చేసిన తడికలపూడి పోలీస్ స్టేషన్ సిబ్బంది

ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్ (శుభోదయం న్యూస్):ఏలూరు జిల్లా..
కామవరపుకోట మండలం రత్నగిరి గ్రామానికి చెందిన రైతు తమ్మినేని సూర్యచంద్ర వరప్రసాద్ తన పామాయిల్ తోటలో పెంచుతున్న శ్రీ గంధం చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు చంపుతామని బెదిరించి అనంతరం చెట్లను దొంగలించి తరలిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు అనుమతులు లేకుండా శ్రీ గంధం చెట్లు నరికి విక్రయిస్తున్నా ముఠా గుట్టు రట్టు చేసిన తడికలపూడి పోలీసులు ఈ కేసు పై ఏలూరు జిల్లా




ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాలతో జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర గారి పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎంవి సుభాష్ గారి ఆధ్వర్యంలో తడికలపూడి ఎస్సై ఈ చెన్నారావు సిబ్బంది కలిసి జాగ్రత్తగా దర్యాప్తు చేపట్టి పలు మండలాల్లో చింతలపూడి కామవరపుకోట టీ నర్సాపురం ధర్మాజీగూడెం పెదవేగి ముసునూరు లో స్మగ్లింగ్ కార్యకలాపాలను గుర్తించి శ్రీ గంధం ముఠాకు చెందిన ఇతర రాష్ట్రాలకు చెందిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు, వారి వద్ద నుండి ఐదు లక్షలు విలువచేసే కలపను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తు బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియపరిచారు

## పావురాల మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి: (శుభోదయం న్యూస్)
మండలం కామయ్యపాలెం గ్రామానికి చెందిన జనసైనికుడు పావురాల మహేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి దురదృష్టవశాత్తు మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం మహేష్ స్వగృహానికి వెళ్లి వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే కుటుంబానికి ధైర్యం చెబుతూ, “మహేష్ కుటుంబానికి జనసేన పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు బండారు అనిల్ కుమార్, టిడిపి నాయకులు గూడపాటి అరుణ్ కుమార్, గుడేల్లి లక్ష్మి నారాయణ, పానుగంటి శ్రీనివాసరావుతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు

## ములగలంపల్లి సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన గంగిరెడ్డి రాఘవయ్య

### డైరెక్టర్లుగా పిన్నమనేని శ్రీను - అక్కిరెడ్డి ప్రభాకర్ రావు

జీలుగుమిల్లి: (శుభోదయం న్యూస్)
జీలుగుమిల్లి మండలం ములగలంపల్లి సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన గంగిరెడ్డి రాఘవయ్య, డైరెక్టర్లుగా పిన్నమనేని శ్రీను, అక్కిరెడ్డి ప్రభాకర్ రావు, ను నియమించారు.ఈ సంధర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ములగలంపల్లి సొసైటీ ధ్వారా రైతులకు అందించాల్సిన ఎరువులను, రుణాలు సకలంలో అందించెందుకు క్రుషి చేస్తానని ఆయన అన్నారు. ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబుకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉండవల్లి సోమసుందరం , తెలుగు యువత అధ్యక్షులు అక్కిరెడ్డి ప్రసాద్ ,సొసైటీ సెక్రటరీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






## మహిళా శ్రేయస్సు కోసమే అనేక పథకాలు అమలు చేస్తున్నాం - ఎమ్మెల్యే

జీలుగుమిల్లి : (శుభోదయం న్యూస్)
మండలం కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో ‘స్వస్థ్ నారి %-% సశక్త్ పరివార్ అభియాన్’ ఆరోగ్య శిబిరాన్ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతిజ్ఞ చేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం సభను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% మహిళల ఆరోగ్యం బలమైన కుటుంబానికి పునాది అని, కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శ్రేయస్సు కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ శిబిరాల ద్వారా గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, టీడీపీ మండల అధ్యక్షుడు సుంకవల్లి సాయి, నాలి శ్రీను, బీజేపీ మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు, బీజేపీ జిల్లా నాయకులు చాట్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్ డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సురేష్, ఎమ్ టి మంగతయారు, కూరం ప్రసాద్ ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ లక్ష్మి దేవమ్మ సిబ్బంది సరళ, మణి, పూర్ణవతి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి జయంతి



చాట్రాయి మండల రిపోర్టర్ చంద్రశేఖర్ ( శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా మండలం లో విశ్వకర్మ మాజీ అధ్యక్షులు గంధాల జయప్రకాష్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జయంతిని ఘనంగా నిర్వహిం చారు. విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ ఆల్ నిర్మాణం కొరకు ఆంధ్రప్రదేశ్ కో– ఆపరేటివ్ సొసైటీ మాజీ రాష్ట్ర అధ్యక్షులు దేశి రెడ్డి రాఘవరెడ్డి దానంగా ఇచ్చిన భూమిలో యూనియన్ జండా ఎగరవేసి వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటానికి పూల మాల వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రా హ్మణ సంఘం మాజీ మండల అధ్యక్షులు గంధాల జయప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విశ్వకర్మల జీవితాలు రోజురోజుకు దుర్భరమవుతున్నాయని,చేతి వృత్తులు పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వకర్మల అభివృద్ధి కోసం సంఘాన్ని పటిష్టం చేసుకోవాలని, మండలంలో విశ్వకర్మ లను ఐక్యం చేసి అభివృద్ధి కోసం చిత్తశుద్ధిగా పనిచేసే కమిటీని త్వరలో ఎన్నుకోవాలని దాని కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం రాంబాబు కోడూరు పురుషోత్తం ఆదిమూలం నాగ మోహన శర్మ,నీలగిరి సాంబశివరావు బాణాల నాగాచారి తదితరులుపాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మోధి జన్మదిన వేడుకలు

జీలుగుమిల్లి:(శుభోదయం న్యూస్)
పోలవరం నియోజకవర్గంలోని జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. మొదట కేక్ కట్ చేసి మోడీ దీర్ఘాయుష్షు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి దిశగా మోడీ కృషి విశేషమని, ఆయన నాయకత్వంలో భారత్ ప్రపంచంలో గౌరవప్రద స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. సాధారణ కుటుంబం నుండి అగ్ర స్థానానికి ఎదిగి ప్రజాసేవలో ఆదర్శంగా నిలిచిన మోడీ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. “మోడీ తీసుకున్న ప్రతి నిర్ణయం దేశ ప్రజల సంక్షేమానికే అని పేదల కోసం సంక్షేమ పథకాలు, యువత కోసం అవకాశాలు, అంతర్జాతీయ వేదికపై భారత ప్రతిష్ట పెంచడం %–% ఇవన్నీ ఆయన గొప్ప నాయకత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ఇటువంటి నాయకుడి పుట్టినరోజును జరుపుకోవడం ప్రతి భారతీయుడి గర్వకారణం” అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటం ఉమా, నాలి శ్రీను, పూనెం ఆదిత్య, బుట్టాయగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చి రాజు తదితరులు కోటమ నాయకులు పాల్గొన్నారు





# జీలుగుమిల్లి సొసైటీ చైర్మన్‌గా సరిపల్లి సత్యనారాయణ రాజు

### డైరెక్టర్లు గా వనమా వెంకటేష్ - వెలగల అజయ్

జీలుగుమిల్లి బీ (శుభోదయం న్యూస్)
జీలుగుమిల్లి సొసైటీ చైర్మన్ గా సరిపల్లి సత్యనారాయణ రాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎరువులు, విత్తనాలు, రుణ సదుపాయాలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా ములగలంపల్లి, దర్భ గూడెం సొసైటీ చైర్మన్ లగా గంగిరెడ్డి రాఘవయ్య, అక్కు శెట్టి విజయ్ ప్రసాద్ తోపాటు మూడు సొసైటీలు డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో పి ఎస్ రాజు, కే సాయిరాజు, కృష్ణారెడ్డి, పెద వెంకటరావు, చిట్టిబాబు, పృథ్వీరాజ్, సరిపల్లి బాబు, జీలుగుమిల్లి సొసైటీ ఇన్చార్జి కార్యదర్శి పి జ్యోతిర్మయి, కూటమి నాయకులు బి రాజబాబు, జి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు నిర్వహించిన బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): గౌరవ ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకట రమణయ్య మరియు పామూరు మండల బిజెపి నాయకులు ఆధ్వర్యంలో పామూరు శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానంలో మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర దామోదర్ దాస్ నరేంద్ర మోడీ గోత్రనామాలతో మీ సబ్కా సాథ్, సబ్కా వికాస్ దృష్టి, ధైర్యవంతమైన సంస్కరణలు లక్షలాది జీవితాలను స్పృశించి, భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత ఎత్తుకు చేర్చాయి.వికసిత్ భారత్ 2047 వైపు మమ్మల్ని నడిపించే క్రమంలో మీకు ఆరోగ్యం,శక్తి సామర్థ్యం,కలగాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి కరుణాకటాక్షాలు, శ్రీ మదన వేణుగోపాలస్వామి, శివపార్వతులు, మరియు ముక్కోటి దేవతల ఆశీర్వాదములు ఎల్లప్పుడూ మీకు ఎల్లప్పుడూ కలగాలని శ్రీ మదన వేణుగోపాలస్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవతలకు పూజా కార్యక్రమం స్వీట్లు పంపిణీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు,జాజం చిన్న సుబ్బయ్య, కొప్పువరపు వెంకట సుబ్బారావు, కొత్తూరి హరిగోపాల్, పందిరి శ్రీనివాసులు, పసుపులేటి నారాయణ, సత్యం, మెంటా నరసింహారావు, బండ్ల నారాయణ,బిజెపి, తెలుగుదేశం, జనసేన, %చీణా% కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### గంగసాని లక్ష్మి హుస్సేన్ రెడ్డికి పుట్టినరోజు ఆహ్వాన పత్రిక అందజేసిన కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి నాయకురాలు నాగమణి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు టౌన్ లో ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి మరియు రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి ను మర్యాద పూర్వకంగా కలిసి తన మనమరాలు పుట్టినరోజు వేడుకలకు ఆహ్వాన పత్రిక అందజేసిన కనిగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలు అయిమొల్ల నాగమణి ఈ కార్యక్రమంలో పార్టీ మహిళా నాయకులు గాయకవాడ సుహాసిని, పందిటి వెంకటలక్ష్మీ, మద్దిశెట్టి భారతి,రాచూరి సుస్మిత,షేక్ షకీలా తదితరులు పాల్గొన్నారు.

# నల్లగుంట్ల కొర్రపోలు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):
ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :17.09.2025 న దోర్నాల మండలం లోని నల్లగుంట్ల మరియు కొర్రపోలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా శ్రీయుత సహాయ వ్యవసాయ సంచాలకులు, యర్రగొండపాలెం వారు ఈ. వెంకట రమణ గారు పాల్గొని గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న మరియు కంది పంటలను సందర్శించి సస్య రక్షణ చర్యలు గురించి వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా ద్రవ జీవామృతం తయారు విధానం ప్రయోగాత్మకంగా చేపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ యూరియా అవుట్ రీచ్ గురించి రైతులకు అవగాహనా కల్పించి, రైతులకు రైతుసేవా కేంద్రం ద్వారా యూరియా ను పంపిణీ చేశారు. అలాగే గ్రామం లో ఉన్న ప్రతి సర్వే నెంబర్ డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని, మొక్కజొన్న సీడ్ ప్రొడక్షన్ కొరకు సాగు చేసే రైతులు కంపెనీ వారి వద్ద తప్పనిసరిగా అగ్రిమెంట్ తీసుకొని సాగు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమం లో %వా% మాధురి, %రాజచీఖీ% సిబ్బంది, సొసైటీ డైరెక్టర్ శేఖర్ గారు పాల్గొన్నారు.



# పసుపులేటి తిరుపతయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణం లో వైఎస్సార్‌సీపీ మహిళా నాయకురాలు పసుపులేటి దుర్గమ్మ గారి భర్త తిరుపతయ్య మరణించిన విషయం తెలుసుకొని బుధవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించిన కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. పసుపులేటి తిరుపతయ్య పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని దేవున్ని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమం లో షేక్ అబ్దుల్ గఫార్,మదతల కస్తూరి రెడ్డి ,పులి శాంతి,దేవకి రాజీవ్,సానికొమ్ము రంగనాయకులరెడ్డి,గాంధ్రపత్రి ఆదినారాయణరెడ్డి, అయిముల నాగమణి,దరిశి సుబ్రహ్మణ్యం,బొట్టు శ్రీను,చింతలపూడి చెంచులు,తోట అశోక్, బివి నారాయణ,షేక్ సంధాని తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

# రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

### జాతీయ పతాకం ఎగురవేసిన జిల్లా అదనపు కలెక్టర్ కమిషనర్ జె.అరుణ శ్రీ



రామగుండం, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్):
స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమ%శీ%లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ద% రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆమె జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం పాలన నుండి తెలంగాణ విముక్తి పొందిన రోజుని పురస్కరించుకొని ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. అన్నారు. కేంద్ర గృహనిర్మాణం %ద% పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ , త్రాగునీరు %ద% పారిశుధ్య శాఖ, జల్ శక్తి మంత్రిత్వ శాఖ సంయుక్తంగా జారీ చేసిన ఆదేశాల ప్రకారం స్వచ్ఛోత్సవ్ అనే థీమ్ తో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని బుధవారం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండు వారాల పాటు పరిశు భ్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఇల్లు , వాడ , ఊరు పరిశుభ్రంగా ఉంచు కోవాలనే అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు . ఈ సందర్భంగా స్వచ్ఛత హీ సేవ లో పాల్గొనడం తో పాటు తాము స్వచ్ఛందంగా మరో వంద మందికి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తామని సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నగర పాలక సంస్థ కార్యాలయంలో పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు . మున్సిపల్ అధికారులు , సిబ్బంది ,మెప్మా సిబ్బంది , స్వశక్తి మహిళలు ర్యాలీ గా గోదావరి ఖని చౌరస్తా కు చేరుకున్నారు , చౌరస్తాలో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , అకౌంట్స్ ఆఫీసర్ రాజు , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్):
ప్రకాశం జిల్లా దోర్నాల మండలం స్థానిక శివసదనంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను పెద్ద దోర్నాల మండల మాజీ బిజెపి కన్వీనర్ సురవరపు గండి వీరారెడ్డి మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శివసదనంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.ఈ సందర్భంగా వారు నాయకులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేదరిక నిర్మూలనలో ఉద్యోగులకు వ్యాపారులకు అన్ని వర్గాల వారికి న్యాయం చేసిందన్నారు. భారతీయ జనతా పార్టీ ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపి కత్తి ఝళిపించి లేకుండా ఉగ్రవాదాన్ని రూపుమాపిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎక్కడ కూడా అవినీతి మరకలు లేకుండా పరిపాలనను చక్కగా చేస్తున్నారని అధికారంలోకి వచ్చి అభివృద్ధి ఏంటో చూపిస్తున్నారుఈ కార్యక్రమంలో దోర్నాల మండలం తెలుగు దేశం పార్టీ కన్వీనర్ ఏరువామల్లికార్జున రెడ్డి, రాష్ట్ర టిఎన్ టియు సి ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, దోర్నాల జనసేన మండల కన్వీనర్ మురళి, మరియు దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ మాబు ,బొచ్చు మల్ల రెడ్డి, అంబటి అల్లు రెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, ఈదర మల్లయ్య, ఇరకసాని దేవయ్య, మౌలాలి, ఉదయం న్యూస్ రిపోర్టర్ మండలపు చిన్న కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బోయకొండ గంగమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేఖ పూజలు నిర్వహించిన ఆకుపాటి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): చిత్తూరు జిల్లా చౌడేపల్లి పల్లి మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రము శ్రీ బోయకొండ గంగమ్మ తల్లీ దేవస్థానం నందలి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ అనంతరం వేద పండితుల చేత ఆశీర్వచనం మరియు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో కాలవ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగంటి వెంకటేష్ దశదిన కర్మలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : పామూరు పట్టణం లో వైఎస్సార్‌సీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ఓరుగంటి పద్మ గారి కుమారుడు ఓరుగంటి వెంకటేష్ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ సందర్భంగా ఓరుగంటి వెంకటేష్ పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమం లో గంగసాని హుస్సేన్ రెడ్డి,యాదాల సాయికిరణ్,గట్ల విజయభాస్కర్ రెడ్డి,ఒకె రెడ్డి, షేక్ గయాజ్,శ్రీరామ శ్రీనివాసులు,కటికల వెంకటరత్నం, పాలేటి ప్రేమ్,మూరబోయిన రాధాకృష్ణ,గాయకవాడ సుభాషిని, పందిటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జీడీకే 5 ఇంక్లైన్ లో పనిచేసిన ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ కార్మికులు మరియు అధికారులు ఆత్మీయ సమ్మేళనం



గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్): స్థానిక ఆర్ సి ఓ ఏ క్లబ్ లో గోదావరిఖనిలో జీడీకే 5 ఇంక్లైన్ లో పనిచేసిన ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ కార్మికులు మరియు అధికారులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోషిక మల్లేష్ మాజీ మేనేజర్ ఫైవ్ ఇంక్లైన్ , రామయ్య , సంజీవ్ కుమార్ మరియు రాజ్ కుమార్ ఇంజనీర్లు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహకులు బత్తుల సూర్యనారాయణ, మంచోజు బ్రహ్మాచారి, కన్నం తిరుపతి, మహమ్మద్ వహీద్, పాసి కంటి సందీప్ , ముడతనపల్లి సత్య నారాయణ, కుమార స్వామి, దేశినేని ప్రసాద్, పరికిపండ్ల మొగిలి, ఉప్పు మల్లయ్య. మానుపాటి తిరుపతి. భక్తి శ్రీనివాస్ పదవి విరమణ కార్మికులు మరియు ఇప్పుడు వివిధ గనిలో పనిచేస్తున్న కార్మికులు అందరూ కలిసి ఈరోజు ఎంతో ఆహ్లాదకరంగా ఆనంద దాయకంగా గడిపారు. గనిలో పనిచేసినప్పుడు జరిగిన సంగతులు గత స్మృతులు స్మరించుకుంటూ సమయం ఆనందంగా గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్మికుడికి సన్మానం చేయడం జరిగింది . జ్ఞాపక సమర్పించి శాలువాతో సత్కరించడం జరిగింది.



## జై విశ్వకర్మ , జై జై విశ్వకర్మ..

సిద్దిపేట, జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్): విశ్వకర్మ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ లో శ్రీ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి నివాళులు అర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్ హైమవతి అడిషనల్,కలెక్టర్ గరిమ అగర్వాల్, సీపీ అనురాధ , బీసీ సంక్షేమ శాఖ అధికారులు ..మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విశ్వకర్మ మహర్షి మనకు కర్మయోగం, శిల్పకళ, నిర్మాణ శాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికి ఆది పితామహుడిగా భావించబడతారు..ప్రతి శిల్పం, యంత్రం, సాంకేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే మొదలైంది .విశ్వకర్మ మహర్షి నిర్మించిన అద్భుతాలు ఎన్నో మనం శ్రుతి, స్మృతి, పురాణాల్లో చదువుతాం.. ఆయన ద్వారకానగరాన్ని, ఇంద్రప్రస్థాన్ని, లంకానగరాన్ని, పుష్పకవిమానాన్ని నిర్మించారు అని గ్రంథాలు తెలుపుతున్నాయి. ఇది ఆయన శిల్పకళా ప్రతిభకు నిదర్శనం కూలీలు, శిల్పులు, ఇంజనీర్లు, కార్మికులు, కర్మకారులు అందరూ ఈ రోజు తమ పనిముట్లు, యంత్రాలను పూజిస్తారు.. ఎందుకంటే ఆ పరికరాలు మన జీవనోపాధికి, సమాజ అభివృద్ధికి మూలాధారం ఈ రోజు మనం కేవలం ఉత్సవం జరుపుకోవడమే కాకుండా, విశ్వకర్మ మహర్షి బోధించిన శ్రమకు గౌరవం, కర్మకు ప్రాధాన్యం, నైపుణ్యానికి విలువ అనే సందేశాన్ని మన జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలి.. ప్రతి పని చిన్నది పెద్దది అని చూడకుండా, కష్టపడి, నిజాయితీతో పనిచేస్తేనే మన జీవితం సార్థకమవుతుంది అందువల్ల ఈ విశ్వకర్మ జయంతి సందర్భంగా మనమందరం శ్రమకు గౌరవం ఇవ్వాలని, నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సంకల్పిద్దాం విశ్వకర్మ జయంతి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రాష్ట్ర వ్యక్తంగా గణంగా జరుపుకుంటున్నాం..ఆయన చరిత్ర భవిషత్ తరాలకి తెలవాలి. జై విశ్వకర్మ మహర్షి.

# పెద్దపల్లి జిల్లా తెలంగాణ భవన్‌లో ఘనంగా జాతీయ సమైక్య దినం..

### -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



రామగుండం, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): తెలంగాణ ఉద్యమ రథసారథి, మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ సమైక్య దినంగా ప్రకటించిన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా బి ఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో ఒకే జాతి, ఒకే దేశం నినాదంతో కెసిఆర్ సెప్టెంబర్ 17ను సమైక్య దినంగా ప్రకటించారని, కులాల పేరిట, మతాల పేరిట వేరైతే దేశం లో అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని, అందరు కలిసి ఉన్నప్పుడే దేశం బాగు పడుతుందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకే బుధవారం రోజున ఘనంగా జాతీయ సమైక్య దినం జరుపుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మాజీ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్ పూదర్ చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, జావేద్, వెన్నం రవీందర్, మధు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేగొండ పిఎసిఎస్ లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండా ఎగరవేసిన చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు



రేగొండ మండలం, రిపోర్టర్ మంతెన సురేష్(శుభోదయం న్యూస్): రేగొండ మండల కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్ రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బొట్ల మధుసూదన్, దాసరి లింగయ్య, మాజీ ఎంపీటీసీలు కేసి రెడ్డి ప్రతాపరెడ్డి, అయిలి శ్రీధర్ గౌడ్, మైస బిక్షపతి, నాయకులు మచ్చిక రవి, కడపక రవి, పిఎసిఎస్ కార్యదర్శి కోడూరు జగన్, సిబ్బంది సంతోష్, చారి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న. రాష్ట్ర రవాణా & బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్..

సిద్దిపేట, జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్): సిద్దిపేట కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై పోలీస్ వందన స్వీకరించి జాతీయ పతాకవిష్కరణ గావించి ప్రజలనుదేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులకు తెలంగాణ అమరవీరులకు జోహార్లు.. జై తెలంగాణ బైరాన్ పల్లి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి వస్తున్న1948 ఆగస్టు 27 న వందలాది మంది అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించము అని అన్నారు.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం ను ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటున్నాంతెలంగాణ ఉద్యమంలో నీళ్ళు, నిధులు, నియామకాలు ప్రజల ఆకాంక్షలతో ఏర్పడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వారి ఆశయాలు ముందుకు తీసుకుపోతుంది తెలంగాణ సాధన కోసం సకల జనులు పోరాడారు..వారి త్యాగాలు అందరం గుర్తించాలి.. వారందరికీ ధన్యవాదాలు..

2023 డిసెంబర్ 7 న మీ అందరి ఆశీర్వాదంతో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడింది

ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం..ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు దాటాయి..ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలకు పెంచుకున్నాం200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. 10 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డులు అందించాం..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సున్నా వడ్డీ ద్వారా మహిళ పథకాలు అమలు చేస్తున్నాంప్రతి పౌరుడు సన్న బియ్యం తినాలని . సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం .. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా,23 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేశాం అని అన్నారు అలాగే సన్న వడ్ల కి 500 బోనస్ఇస్తున్నాం..10 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూం ఇళ్ల కోసం ఎదురు చూశారు.. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. రెవెన్యూ ప్రక్షాళన చేస్తూ భూ భారతి తీసుకొచ్చాం. భూగ్రామ పరిపాలన అధికారులను నియమించాం. తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా పాడుకుంటున్నాం చరిత్ర లో నిలిచే విధంగా పెండింగ్ లో ఉన్న అమరవీరుల స్థూపాన్ని పూర్తి చేస్తాం..చాకలి ఐలమ్మ తొలి తరం ,మలి తరం ఉద్యమకారులను గుర్తు చేసుకుంటున్నాం తెలంగాణ కవులను కళాకారులను గౌరవించుకుంటున్నాం సాధించుకున్న తెలంగాణ లో అందరూ సుఖ సంతోషాలతో ఉండేలా ప్రజా పాలన అందిస్తున్నాం ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృధి కొరకే అని నినదిస్తున్నాం ప్రభుత్వం ఇస్తున్న కార్యక్రమాలు సూక్ష్మ స్థాయిలో ప్రజలకు చేరాలా అందించాలి ముఖ్యమంత్రి చెప్తున్నట్టు గతంలో పేదలకు పంపిణీ చేయడానికి భూములు నిధులు ఉండేవి..ఇప్పుడు ప్రభుత్వం ఇవ్వగలిగేది సంపూర్ణ విద్య..100 శాతం అక్షరాస్యతా.. విద్య కు ప్రథమ ప్రాధాన్యత ప్రభుత్వం అందిస్తుంది ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి.. సీఎం గారు,నేను , సిఎస్ రామకృష్ణ రావు ,%స్త్రజూంౕ% చైర్మన్ వెంకటేశం లాంటి వారు ప్రభుత్వ పాఠశాలల్లో నే చదివి వచ్చాం.. అందరూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి..ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఒక మొక్క నాటి తెలంగాణ లో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో మీకు అభినందనలు తెలియజేస్తున్న. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. అనురాధ, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ



అగ్రవాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ మరియు ఇతర శాఖల సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం కార్పోరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞమహోత్సవము వేడుకలు



రామగుండం, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): స్థానిక స్వతంత్రచౌక్ లో రామగుండం కార్పోరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ యజ్ఞమహోత్సవము పురస్కరించుకొని విశ్వకర్మ యజ్ఞ మహోత్సవమును ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జెండా ఆవిష్కరణ అనంతరం విశ్వకర్మ శోభాయాత్ర బైక్ ర్యాలీ లక్ష్మీ నగర్ కళ్యాణ్ నగర్, చౌరస్తా మీదుగా నిర్వహించుకోవడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామగుండం కార్పోరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండపర్తి నరహరి, కట్ట నగేష్ కుమార్, అధిక సంఖ్యలో స్వర్ణకార సంఘ సభ్యులు మరియు మాజీ కార్పొరేటర్లు ఘన్మకుల తిరుపతి, బాలరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖని లో విక్టరీ వెంకటేష్ అభిమానుల ఆర్థిక సాయం

### విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఆలకుంట రాజేందర్



రామగుండం, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): గోదావరిఖని విక్టరీ వెంకటేష్ అభిమాని సంజయ్ తాండే వాళ్ళ నాన్న ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న విక్టరీ వెంకటేష్ ఫ్యాన్స్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఆలకుంట రాజేందర్ వారి టీం అందరూ కలిసి మనిషికి కొంత పోగు చేసి వారి ఇంటికి వెళ్లి తన తోటి అభిమాని కి 6,700 రూపాయలు వారికి ఆర్థిక సాయం అందించారు. జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని మా విక్టరీ వెంకటేష్ అభిమానులు అందరూ కలిసికట్టుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. అలాగే మా తోటి అభిమాని సంజయ్ వాళ్ళ తండ్రి చనిపోయారని తెలిసి వారిని పరామర్శించి మా వంతుగా మా తోటి అభిమాని ఆపదలో ఉన్నాడని మా వంతుగా అభిమానులు అందరం కలిసి జమ చేసిన 6700 రూపాయలు వారికి మా వంతుగా సహాయం అందించడం జరిగింది.పెద్దపల్లి జిల్లాలో ఉన్న వెంకటేశ్ అభిమానులకు ఎవరికి ఆపద వచ్చినా మేము అభిమానులందరం కలిసికట్టుగా ముందుంటామని తెలియజేస్తున్నాం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి రాజు మోరె. కిషోర్, గరిగంటి కుమార్ జూపాక శ్రీకర్, పారుపల్లి వెంకటేష్, మాద రమేష్, కుమార్,కటుకు వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్): స్థానిక రీగల్ షూమార్ట్ సమీపంలో జాతీయ జెండాను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా ఆవిష్కరించారు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ హాజరై జాతీయ జెండాను వారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది అనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ మరియు రామాలయ కమిటీ చైర్మన్ గట్ల రమేష్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలన కు చర్మ గీతం పాడి భారత ప్రభుత్వంలో మిగిలిన చేసి తెలంగాణకు స్వేచ్ఛ సమానత్వాన్ని హక్కులను కల్పించిన ఘనత అప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంది పండిత్ జవహర్ లాల్ నెహ్రూ భారత హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వేచ్ఛ సమానత్వాన్ని కల్పించారు ఆపరేషన్ పోలో ద్వారా తెలంగాణను నిజాం పాలకుల కబంధ హస్తాల నుండి తెలంగాణకు పూర్తి విముక్తి లభించిందని తెలియజేశారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన ప్రజా పాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల చేత మెప్పించబడ్డదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండి ముస్తఫా, పెద్దల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, హనుమ సత్యనారాయణ, ఫజల్, గుంపుల తిరుపతి, గడ్డం శేఖర్, బెంద్రం రాజిరెడ్డి, గుండేటి శంకర్, దాసరి విజయ్, ఎండి బాబుమియా, రాజిరెడ్డి,మారుపాక శంకర్, స్వప్న, శాంతి, శంకర్, ఆసిఫ్, ఆడెపు రవి, పత్యం రాజు, ఖండం ప్రభాకర్, వేల్పుల లింగం, నరసయ్య, తోపాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్



గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్ ): తెలంగాణ బీసీ ప్రజా సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గా రాళ్లబండి ప్రసాద్ ను తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ నియమించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పోలవేణి నరేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ పదవి రావడానికి కృషిచేసిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో కమిటీలు వేసి కార్యకర్తల్ని నియమించి బిసి ప్రజా సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం అని ముఖ్యంగా మహిళలకి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అని ఆయన అన్నారు.

# మహిళలకూ, విద్యార్థులకు రక్షణ నూతన చట్టాల, సైబర్ నేరాల, అవగాహన సదస్సు కార్యక్రమం..

సిద్దిపేట, జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్): బక్రీచెప్యాల జిల్లా పరిషత్ హై స్కూల్ " విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన త్రీటౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిద్దిపేట షీటీమ్ బృందం..పోలీసులంటే భయం వీడి ధైర్యంగా ఫిర్యాదు చేయాలి కుటుంబ సమస్యలను చదువుతో ముడి పెట్టవద్దు అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి. ఎస్ఐ మాట్లాడుతూ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసులు అంటే భయం వేడాలి ఏదైనా ఉంటే ధైర్యంగా ఫిర్యాదు చేయాలి, పరీక్షలు అంటే భయపడవద్దు, ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యం, ఎవరికన్నా ఏదైనా జరిగితే మనకెందుకులే అని నిర్లక్ష్యం చేయకూడదు, ఉన్నతంగా చదువుకుని పై స్థాయికి వెళ్ళాలి, ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణము వ్యక్తిత్వం చాలా ముఖ్యం, ఇష్టపడి చదివి మంచి ర్యాంకు సాధించాలి, కుటుంబ సమస్యలను చదువుతూ ముడి పెట్టవద్దు, ఉపాధ్యాయులు గురువులు అంటే భయం భక్తి ఉన్నవారు జీవితంలో వారు అనుకున్న గోల్డ్ సాధిస్తారు. ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం చాలా ముఖ్యం, సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ, మీ బంధువులు కానీ, ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన



రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నాగేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుళ్లు మమత, రజని, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## సిద్దిపేట జిల్లా ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలకు విజ్ఞప్తి..

# ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలి .

### -మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ..

సిద్దిపేట, జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్): ప్రైవేట్ హాస్పిటల్ లు ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేత పై వెనక్కి తగ్గాలి. ఆరోగ్య శ్రీ నిలివివేయడం వల్ల పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మానవీయ కోణంలో హాస్పిటల్ యాజమాన్యాలు ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడగానే ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితి ఐదు లక్షల నుండి పది లక్షల పెంచడంతోపాటు గడిచిన 21 నెలలలో రాష్ట్ర వ్యాప్తంగా 1779 కోట్ల రూపాయలను ఆరోగ్య శ్రీ కింద ప్రైవేట్ హాస్పిటల్ లకు ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 1375 వైద్య చికిత్సల చార్జీలను సగటున 22 శాతానికి పైగా పెంచింది.. కొత్తగా 163 రకాల ఖరీదైన వైద్య సేవలను ఆరోగ్య శ్రీ లో చేర్చి పేదలకు ఇబ్బందులు లేకుండా మరిన్ని వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చింది.. కొత్త ప్యాకేజీల చేర్పుతో అదనంగా 487.29 కోట్ల రూపాయలు పేదలకు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది.. 2014-23 నవంబర్ వరకు సగటున నెలకు 57 కోట్ల రూపాయలు హాస్పిటల్ లకు చెల్లించగా 2023 డిసెంబర్ నుండి 2024 డిసెంబర్ వరకు సగటున 75 కోట్లు ప్రభుత్వం చెల్లించింది. మా మంత్రి దామోదర రాజనర్సింహ గారు ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారు. ఇప్పటికే రెండు రోజుల్లోనే 100 కోట్లు ప్రైవేట్ హాస్పిటల్ లకు విడుదల చేశారు... ఆ డబ్బులు హాస్పిటల్ ఖాతాలో జమ అయ్యాయి... పెండింగ్ డబ్బులు విడతల వారిగా చెల్లిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృశ్య హాస్పిటల్ యాజమాన్యాలు అర్థం చేసుకోవాలి.. హాస్పిటల్ యాజమాన్యాలు మానవీయ






కోణంలో వెంటనే ఆరోగ్య శ్రీ సేవలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్న అని, అందరికీ ధన్యవాదాలు తెలిపారు..

## సత్య సాయి సంజీవిని చైల్డ్ హార్ట్ కేర్ సెంటర్ లో 196 మంది పిల్లలకు ఉచిత గుండె ఆపరేషన్ చేసిన సందర్భంగా గిఫ్ట్ ఏ లైఫ్ ప్రోగ్రాంలో.. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు ..

సిద్దిపేట జిల్లా ప్రతినిది(శుభోదయం న్యూస్): సత్యసాయి ట్రస్ట్ వాళ్లు చేసే గొప్ప కార్యక్రమంలో ఉడుతా భక్తిగా నేనేదో ప్రయత్నం చేసి ఉండొచ్చు. లైఫ్ ఇస్ షార్ట్ బట్ ఈ హాస్పిటల్ ఇస్ ఫరెవర్.. ఈ హాస్పిటల్ కి వచ్చి పిల్లలతో, తల్లిదండ్రులతో మాట్లాడటం ఎంతో సంతోషంగా ఉంది. తల్లిదండ్రుల కళ్ళల్లో ఆ మెరుపులు చూస్తుంటే ఎంత ఆనందంగా ఉందో మాటల్లో చెప్పలేను. . ఇప్పుడే శ్రీనివాస్ చెప్పినట్టు ఈ హాస్పిటల్లో కేవలం మందులే కాదు దేవుని ఆశీర్వాదం, ప్రేమ దొరుకుతుంది. .ఇక్కడికొచ్చే పేషెంట్లను వారు తమ పిల్లలుగా భావించి సేవలు చేస్తున్నారు.. ఇక్కడ పనిచేసే ప్రతి ఒకరు చిరునవ్వుతో, ఆప్యాయంగా పలకరించి సేవ చేస్తున్నారు. అదే సగం రోగాన్ని తగ్గిస్తుంది. సిర్ఫ్ దిల్ బినా బిల్.. ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్ చేసి, కడుపునిండా అన్నం పెట్టి, బస్సు కిరాయిలు పెట్టి పంపించారని తల్లిదండ్రులు చెప్తున్నారు.. దాదాపు రెండు దశాబ్దాల ప్రజా జీవితంలో కొన్ని పనులు అత్యంత సంతృప్తిని, ఆనందాన్ని కలిగిస్తాయి. అందులో ఒకటి ఈ సత్యసాయి హార్ట్ ఇన్స్టిట్యూట్ నెలకొల్పడం. కాళేశ్వరం ద్వారా నీళ్లను పంట పొలాలకు పారించి రైతుల కళ్ళల్లో ఆనందం చూశాను. ఈరోజు గుండె ఆపరేషన్ జరిగిన పిల్లలు, వారి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందాన్ని చూశాను. సత్యసాయి ట్రస్ట్ వారు ఈ ప్రాంతంలో గర్భిణీల బాగోగులు చూసేందుకు ఒక ఆసుపత్రి పెట్టాలని అడిగారు. పిల్లలకు గుండాపరేషన్ చేసే ఆసుపత్రులను వివిధ రాష్ట్రాల్లో సత్యసాయి ట్రస్ట్ వారు నిర్వహిస్తున్నారు. అలాంటి ఆసుపత్రి ఒకటి ఇక్కడ పెట్టండి అని నేను వారికి విజ్ఞప్తి చేశాను. మాటల్లో నేను వీరికి కృతజ్ఞత చెప్పలేను. ఏదైనా మాట్లాడ్డం చాలా సులువైన విషయం. కానీ ఇంత పెద్ద ఆసుపత్రి నిర్మించి వందల మంది పిల్లలకు ఉచితంగా ఆపరేషన్లు చేసే ఇంత గొప్ప కార్యక్రమం చేయడం చాలా గొప్ప విషయం.

వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు ఇక్కడికి వస్తారు. వారికి ఇక్కడ భాష తెలియదు ఏమి తెలియదు. అయినప్పటికీ వారిని గుండెలకు హత్తుకొని నాణ్యమైన వైద్యం అందిస్తున్నారు. ఈ ప్రాంత నాయకునిగా ఈ ప్రాంత ప్రజలుగా మనం ఎప్పటికీ సత్యసాయి ట్రస్టుకు, శ్రీనివాస్ గారికి రుణపడి ఉండాలి. ఈ సేవ నుండి మనం కూడా కొంత ప్రేరణ పొందాలి. ఇక్కడ ఆపరేషన్ చేసుకున్న వారందరూ పేదవారే. ఇంతకుముందు వారు మాటల్లో చెప్పారు. రోజుకి రెండు మూడు వందల రూపాయల కూలి పనిచేసే వాళ్లము అని చెప్పారు. మీరు వీరికి అందించిన వైద్యం చాలా గొప్పది. ఒక జీవితాన్ని ఇచ్చింది. .. పుట్టపర్తి ఆశ్రమంలో ప్రపంచ దేశాల నుండి ఉన్నత స్థాయిలో ఉన్నవారు కూడా వచ్చి పని చేస్తారు. ఇక్కడికి వచ్చినప్పటి నుంచి అన్నీ మర్చిపోయి నా ఫోన్ కూడా స్విచాఫ్ చేసి ఆనందంగా, సంతోషంగా గడిపాను. .ఆ పిల్లల ముఖంలో ఆనందాన్ని చూస్తే నాకు కొత్త ఉత్సాహం కలిగింది. ఈ కార్యక్రమం గురించి ఎక్కువమందికి తెలపాలి. ఇంకెక్కువమంది దీని ద్వారా లబ్ధి పొందాలని కోరుకుంటున్నాను. 2,60,000 మంది పిల్లలు దేశంలో గుండె సమస్యతో బాధపడుతుంటే కేవలం 10 శాతం మందికి మాత్రమే వైద్యం అందుతున్నది. ఆ పిల్లలు, తల్లిదండ్రులు పడే బాధ, క్షోభ అనుభవించే వారికే తెలుస్తుంది. ముందు పిల్లలు బరువు పెరగకుండా, శ్వాస తీర్చుకోవడం కష్టమై ఎంతో ఇబ్బంది పడుతుంటే తల్లితండ్రులు ఎంత క్షోభ అనుభవించి ఉంటారు. ఇంకా ఈ దేశంలో దాదాపు 60, 70 వేల మందికి ప్రతి సంవత్సరం వైద్యం అందడం లేదు. . అది ఎంత తొందరగా గుర్తించి వైద్యం అందుతే అంత తొందరగా పిల్లలు కోలుకుంటారు. ఒక ఆపరేషన్ థియేటర్ ఉంది. ఆపరేషన్లు పెరిగిన కొద్దీ ఇంకో ఆపరేషన్ థియేటర్ ఓపెన్ చేసి ఎంతమందికైనా వైద్యం అందిస్తామని వారు అంటున్నారు. ఇక్కడ ట్రైనింగ్ సెంటర్ ని కూడా ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమం చేపడతామన్నారు అందుకు ధన్యవాదాలు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు, ఎంతో మంది పిల్లల ప్రాణాలు కాపాడిన డాక్టర్లకు మనస్ఫూర్తిగా కృతజ్ఞత తెలుపుతున్నాను



## ఆంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో పాల్గొన్న టూ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్ .





సిద్దిపేట, జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్): స్థానిక సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాకతీయ టెక్నో హైస్కూల్లో టూ టౌన్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ %బా×% శ్రీనివాస్ సార్ ఆధ్వర్యంలో ఆంటి డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టూ టౌన్ ఎస్సై శ్రీనివాస్ గారు మాట్లాడుతూ%ొ%చిన్ననాటి నుండే విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా,ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని కోరారు. అలాగే జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, మనం చదువుకున్న పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఉద్బోధించారు. సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే సమాజంలోని చెడు అలవాట్లను అలవర్చుకోకుండా, మంచి అలవాట్లపై అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా జీవించాలన్నారు. అంతేకాకుండా గొప్ప వారి చరిత్రలు చదువుకొని, సమాజ సేవకులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జగ్గు మల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాల్గొన్నారు

## జిల్లా కేంద్రంలోని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి కే. హైమావతి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు స్వతంత్ర సమరయోధుడు సర్దార్ వల్లభాయి పటేల్, తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసి అందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి రమేశ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకలు పంపిణీ..





సిద్దిపేట, జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్): సిద్దిపేట జిల్లా నంగునూరు మండల్ ఆరేపల్లి గ్రామంలో, ఆరేపల్లి పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఆర్ సంధ్య %ఎఎ% మా పాఠశాల విద్యార్థులకు పలకల పంపిణీ చేయడం జరిగింది. వారికి పాఠశాల హెడ్మాస్టర్ పొట్ల చెరువు నాగయ్య ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొనడం జరిగింది..

## గజ్వేల్ లోభారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు .



గజ్వేల్(శుభోదయం న్యూస్): భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బుధవారం గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ అధ్వర్యంలో మండల పరిధిలోని ప్రముఖ క్షేత్రం దిలాల్పూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పైన అర్చన చేయించడం జరిగింది తదనంతరం అందిపూర్ గ్రామంలోని పిహెచ్సి సెంటర్లో పేషంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా 75 సం లు పూర్తి చేసుకున్న సందర్భంగా అర్చన చేపియడం జరిగింది. 100సం లో పాటు ఆయురారోగ్యాల తో ఉండాలి అని ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూసెలా చేసిన కలియూగ కరుణజన్ముడు అని తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మండల బిజెపి సీనియర్ నాయకులు మండల పది అధికారులు బుతు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

## హెచ్.ఎ.ఎల్.లో ఘనంగా విశ్వకర్మ జయంతి



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్( శుభోదయం న్యూస్): హెచ్.ఎ.ఎల్. లో ఈ రోజు కమ్యూనిటీ హాల్ లో విశ్వకర్మ జయంతి ని పురస్కరించుకొని శ్రీ విరాట్ విశ్వకర్మ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దయాకర్, ప్రధానకార్యదర్శి మోహన కృష్ణా ఆధ్వర్యంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్న గుర్తింపు యూనియన్ హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి, గౌరవ అధ్యక్షులు విజయ్ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు,వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు, గ్యానేశ్వర్, కుతాడి కృష్ణా, జోగారావు,బాబీ,భారతి, మంజుల నీలవేణి, సుధీర్, రమణ, సూర్యప్రకాష్, నాగరాజు,జాహ్నవి, అనిల్ రెడ్డి, సత్యనారాయణ, సురేష్, నాగార్జున, వెంకటేష్, చారీ, అశోక్, ఆంజనేయులు,మురళి,వేణుల్ గోపాల్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం సందర్భంగాజెండా ఆవిష్కరణ



వలిగొండ, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నందు జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జగన్నాధ్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్,ఎంపీడీఓ జి జలంధర్ రెడ్డి, పర్యవేక్షకులు మరియు కార్యాలయ సిబ్బంది,ఏ పి ఓ,ఎం పి ఓ,ఈ జీ ఎస్,సిబ్బంది,పత్రికా విలేఖరులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు



వలిగొండ, మండల రిపోర్టర్(శుభోదయంన్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ-సిపిఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పార్టీ నూతన ఆఫీస్ స్థలంలో జెండా ఎగరవేశారు.ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్బీనగర్ లో ఘనంగా శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



శంకర్‌పల్లి , ప్రతినిధి ప్రవీణ్( శుభోదయం న్యూస్): ఎల్బీనగర్ నియోజకవర్గం లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివప్రకాష్ హాజరై విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులతో కలిసి ర్యాలీలో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం సభ్యులతో ప్రత్యేక పూజలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు.

# శంకర్‌పల్లి ఏఎంసీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

శంకర్‌పల్లి శుభోదయం ప్రతినిధి ప్రవీణ్ (శుభోదయం న్యూస్): శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, డైరెక్టర్లు, అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.






# శ్రీ విశ్వకర్మ మయబ్రహ్మ సంఘంలో ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు

రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో బుధవారం నాడు శ్రీ విశ్వకర్మ మయబ్రహ్మ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ విశ్వకర్మ పంచ కులవృత్తుల వారికి ఆరాధ్య దైవమన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి విశ్వకర్మ నడుచుకోవాలన్నారు. విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించిన మెదక్ జిల్లా విశ్వకర్మ బంధు మిత్రులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి యాదగిరి చారి సెక్రటరీ వెంకటేశం చారి సలహాదారులు కృష్ణమా చారి రాజు చారి గోపాల్ చారి సదానందం చారి ప్రసాద్ చారి తదితరులు పాల్గొన్నారు

# భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



వలిగొండ, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ సారథ్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం,ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా సేవా పక్షం మండల కన్వీనర్ కందుల తానేష,కో కన్వీనర్లు మందుల లక్ష్మి,పల్లెర్ల నరసింహ ల ఆధ్వర్యంలో వలిగొండ పట్టణంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు జాతీయ పతాకావిష్కరణ, మరియు మోడీ పుట్టినరోజు సందర్భంగా ప్రధాన కూడలిలలో, ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రజాకారుల కబంధ హస్తాల నుండి తెలంగాణకు నిజమైన విముక్తి సెప్టెంబర్ 17 వ తేదీన జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని,రానున్న రోజుల్లో వారి నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి చెందాలని ప్రజలకు,కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, బందారపు లింగస్వామి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బంధారపు రాములు, శిలోజు శ్రీరాములు, బచ్చు శ్రీనివాస్, ఎలిమినేటి వెంకటేశం, పాక పుల్లయ్య , మైసొల్ల రామనర్స్, బిక్షం, మండల పదాధికారులు లోడే లింగస్వామి గౌడ్, దయాకర్,నాగరాజు, వెంకటేశం,రంజిత్ రెడ్డి, రామచంద్రు, అంజమ్మ, మచ్చగిరి, మహేష్, నరేందర్ రెడ్డి వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర చెరిపివేస్తే చెరిగిపోయేది కాదు -సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్

వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): వలిగొండ మండల కేంద్రంలోనివీరతెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ మాట్లాడుతూ,వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటం ప్రపంచంలో ఎన్నో పోరాటాలకు స్ఫూర్తినిచ్చిందన్నారు నాడు తెలంగాణ ప్రాంతంలో దొరలు, జాగిర్దారులు, పటేల్ పట్వారిలు, నైజాం రజాకారు యూనియన్ సైన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి జరిపిన మహోన్నత పోరాటమన్నారు. ఈ పోరాటం దోపిడీ, పీడనలను,వెట్టి చాకిరిని నిర్మూలించడమే కాకుండా ప్రజలకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందన్నారు. సుమారు 4000 మంది రక్త తర్పణతో లక్షలాధి ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిపెట్టిందన్నారు, నాడు విసునూరు రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి లాంటి దుర్మార్గులను తరిమికొట్టిన చరిత్ర సాయుధ రైతాంగ పోరాటమన్నారు,ఆ పోరాటానికి నాయకత్వం వహించింది, కమ్యూనిస్టులు మాత్రమేనని పోరాట చరిత్రను గుర్తు చేశారు. కమ్యూనిస్టుల నాయకత్వాన 3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు సాధించి పెట్టిందన్నారు. ఈ పోరాటం ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్నారు,భూ పంపిణీ ద్వారా లక్షలాది మంది పేదలకు భూమిని సాధించి పెట్టిందన్నారు,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడే ధైర్యాన్ని అందించిందన్నారు, 1946 లోనే మహిళలకు సమాన అవకాశాలు ఇచ్చి మహిళల్ని కథనరంగంలో కార్యోన్ముఖులను చేసి వారిని నాయకత్వ స్థానంలోకి తీసుకువచ్చిందన్నారు మల్లు స్వరాజ్యం,ఆరుట్ల కమలాదేవి లాంటి వీరనారులను తయారు చేసిందన్నారు పేదలకు, ముఖ్యంగా మహిళలకు విద్యను అందించే విషయంలో ఆంధ్ర మహాసభ నాయకత్వంలో వయోజన విద్యాను ప్రారంభించి లక్షలాది గ్రామాల్లో చదువు చెప్పిందన్నారు ఈ పోరాటం ద్వారా అనేకమంది కవులు కళాకారులు ముందుకు వచ్చారని బండి యాదగిరి,సుద్దాల హనుమంతు,సి నారాయణరెడ్డి,కాళోజి నారాయణరావు లాంటివారు అనేకమంది సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజలను చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఘనమైన చరిత్ర కలిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింలు గొడవగా వక్రీకరణ చేయాలని భావిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్ లకు ఈ పోరాటంతో ఎలాంటి సంబంధం లేదన్నారు వీరోచిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మతం రంగు పులిమితే చరిత్ర హీనులవుతారని అన్నారు 4000 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానమే వీరోచిత సాయిధర రైతాంగ పోరాటమని గుర్తు చేశారు నాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడుతున్న సమయంలో బ్రిటిష్ వారివంతన చేరిన గాడ్సే సావర్కర్ల వారసులు బిజెపి ఆర్ఎస్ఎస్ సంగుపరివారశక్తులు అన్నారు ప్రపంచ చరిత్రలో వీరోచిత స్థానం కలిగిన వీర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను ఎవరో చెరిపేస్తే చెరిగిపోయేది కాదని ఆ చరిత్రను ముందుకు తీసుకెల్లే అనేకమంది



నాటి పోరాట వారసులు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ఉన్నారన్నారు ప్రజలు ఉన్నంతవరకు ఈ చరిత్ర ఉంటుందని ఈ పోరాట చరిత్రను గ్రామ గ్రామాన నేటి తరానికి అందించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలపై వారి వారసులపై ఉందన్నారు మత చిచ్చు రేపి తమ పబ్బము గడుపుకోవాలని చూస్తున్న మతోన్మాదముకలకు వ్యతిరేకంగా పోరాడినప్పుడే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుల వారమవుతామని, మతోన్మాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేశం,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్,పట్టణ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటేపాక శివకుమార్,ఈర్లపల్లి ముత్యాలు,పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర,నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి,రోండి మల్లేష్,రుద్రపల్లి రామలింగం,బిక్షపతి,శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సంజీవని ఆసుపత్రి సేవలు అభినందనీయం

**: మాజీమంత్రి,లిఎమ్మెల్యే హరీష్ రావు**



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొ మ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్): శ్రీ సత్య సాయి సెంటర్ ఫర్ చైల్డ్ హార్డ్ కేర్ ఆస్పత్రి సేవలు అభినందనీయమని మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. బుధవారం కొండపాక లోని శ్రీ సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిఫ్ట్ ఆఫ్ లైఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిఫ్ట్ ఆఫ్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్యసాయి సంజీవని ఆసుపత్రి అనేకమంది పేద పిల్లలకు ఉచితంగా గుండె శస్త్ర చికిత్సలు చేయడం అభినందనీయమన్నారు. శ్రీ సత్య సాయి సంజీవని ఆసుపత్రి పిల్లలకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడం ద్వారా సంజీవనిగా పునర్జీవం పోస్తున్నారని ప్రశంసించారు. అనంతరం ఆస్పత్రి చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ... పేద పిల్లల నిమిత్తం ప్రారంభించిన ఈ ఆస్పత్రి లో సంవత్సరానికి అనేకమంది పిల్లలకు గుండె శస్త్ర చికిత్స చేసామని, దీంతో పాటు ఉచితంగా మందులు అందజేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, సిద్దిపేట నేతలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రామాయంపేటలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ వెంకట రాజాగౌడ్,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద ఫయాజోద్దీన్ వ్యవసాయ కార్యాలయం వద్ద రాజ్ నారాయణ,తహసిల్దార్ కార్యాలయం వద్ద రజనీకుమారి,మున్సిపల్ కార్యాలయం వద్ద దేవేందర్,ఎంపీడీవో కార్యాలయం వద్ద శాజీలోద్దీన్,న్యాక్ కార్యాలయం వద్ద రామకృష్ణ చారి,ఎంఈఓ కార్యాలయం వద్ద శ్రీనివాస్ పలు ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు,పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగరవేసి ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజాపాలనలో అధికారులు సిబ్బంది,పౌరులకు పారదర్శకంగా సేవలందించడమే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు తక్షణ సమస్యల పరిష్కారం కోసం తాము పనిచేస్తున్నామన్నారు. ప్రజా పాలన దినోత్సవం ద్వారా ప్రతి సమస్యను వినిపించి వేగంగా ప్రజల సమస్యలను పరిష్కరించడం తమ ప్రధాన ధ్యేయమన్నారు. పారదర్శకత బాధ్యతాయుత వ్యవస్థలో ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,పాఠశాలల ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ కాళికాదేవి మనుమయ సంఘంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో శ్రీ కాళికాదేవి మనుమయ సంఘం పట్టణ అధ్యక్షులు కమ్మరి యాదగిరి చారి ఆధ్వర్యంలో మనుమయ సంఘం సభ్యులు శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం పంచకుల వృత్తులవారు ఈ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారన్నారు. ప్రాచీన భారత శాస్త్రాలలో వేదాలలో మరియు పురాణాలలో సృష్టికర్తగా ప్రశంసింపబడిన గొప్ప మహనీయుడన్నారు. ఆయనను దేవశిల్పి దేవతల వాస్తుకారుడు నిర్మాణకారుడు గా పిలుస్తారన్నారు. హిందూ మతంలో విశ్వకర్మకు ఎంతో ప్రాధాన్యత ఉందంటే ఆయనే.దేవతలకు ఆయుధాలు పుష్పక విమానం వంటి అద్భుత నిర్మాణాలను సృష్టించినవాడుగా పేరొందినవాడన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం పట్టణం గ్రామాలలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ప్రతి ఒక్కరు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కమ్మరి యాదగిరి చారి,ఉపాధ్యక్షులు కోడపర్తి పాండు చారి,గౌరవ అధ్యక్షులు ఉమ్మడాజీ రాములు చారి,సహాయ కార్యదర్శి కమ్మరి వెంకట్ చారి సలహాదారులు కమ్మరి చంద్రమౌళి చారి సంఘ సభ్యులు ఉమ్మడాజీ శ్రీనివాస్ చారి,వడ్ల ఆంజనేయులు చారి,మంచోళ్ళ నగేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వార్డు అధికారులను సన్మానించిన మున్సిపల్ కమిషనర్ దేవేందర్

రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ మున్సిపల్ మేనేజర్ రఘువరన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న 11 మంది వార్డు అధికారులుగా గతంలో పని చేసినటువంటి వాళ్లు ప్రస్తుతం రెవెన్యూ డిపార్ట్మెంట్ కు జిపిఓగా తిరిగి వెళుతున్న సందర్భంగా వార్డు అధికారులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు రాజశేఖర్ రవీందర్ శిరీష నవనీత రాజు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

లిజుక్కల్, ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్( శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జుక్కల్ మండల కేద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జాతీయ జెండా ఆవిష్కరించారు.. ఆయన మాట్లాడూతూ...ఎందరో మహనీయుల త్యాగఫలం వల్ల రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో తెలంగాణ విలీనమైన శుభదినం రోజున జరుపుకుంటున్న "ప్రజా పాలన దినోత్సవం" సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుభాకాంక్షలు తెలియజేశారు..ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని ప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, వారి ఆలోచన.. ఇది నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి అని పేర్కొన్నారు..తెలంగాణ అంటే త్యాగం.. ఆనాటి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ బీఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

లిజుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ ఆధ్వర్యంలో డోంగ్లి మండలం మొఘ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే



పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ ఎ ఏం సి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, ఉప సర్పంచ్ నగేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగ్రామ్ పటేల్, సుధాకర్ గౌడ్, సాయి పటేల్,కాంగ్రెస్ నాయకులు తదితరులు వున్నారు.

## బీర్కూర్ లో ఘనంగా ప్రధాని మోదీజీ జన్మదిన వేడుకలు



బీర్కూర్,మండలం రిపోర్టర్(శుభోదయం న్యూస్): భరతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని దామోదర్ దాస్ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీర్కూర్ బిజెపి మండల అధ్యక్షులు నాగేల్ల సాయికిరణ్ ప్రధాన కార్యదర్శి యోగేష్ మండల ఉపాధ్యక్షులు రాము హనుమాన్లు, వడ్ల బసవరాజ్ ,బిజెపి సీనియర్ నాయకులు పోచి గోండ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్, లింగాపురం రవి,బిజెపి నాయకులు పండరి ,నగేష్, ప్రవీణ్ , కార్యకర్తలు సందీప్, వెంకట్ ,శ్రావణ్, జగదీష్

# బాన్సువాడ టౌన్ కోఆర్డినేటర్‌గా - వసే చౌస్



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ లను నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం. బాన్సువాడ టౌన్ కోఆర్డినేటర్ గా వసే చౌస్ నీ నియమించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు సోషల్ మీడియా లో కాంగ్రెస్ పార్టీ చేసే అభివృధి పనులకు ప్రజలకు చేరవేసే విధంగా కష్టపడి నా పైన నమ్మకం తో ఈ బాధ్యతను అప్పగించిన పోచారం భాస్కర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు

# మద్నూర్ సహకార సంఘంలో ప్రజాపాలన దినోత్సవం



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్నూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో బుధవారం సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఆయన మాట్లాడుతూ...ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తూ,తెలంగాణ బాణిస సంకెళ్ళు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైంది.రాచరిక పాలన అంతమై ప్రజాస్వామ్య వ్యవస్థానం ప్రారంభమైంది. తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా ప్రజా పాలనలో జీవించే హక్కును సాధించుకున్న చారిత్రాత్మక ఘట్టాన్ని ఈ దినోత్సవం అందరికీ గుర్తు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ మార్కెట్ చైర్మన్ సౌజన్య రమేష్ వైస్ చైర్మన్ పరమేశ పటేల్ హనుమాన్లు స్వామి కార్యదర్శి జోలిగే వార్ బాబు పటేల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రసాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో బుధవారం జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గ సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్నరు. ఆయన మాట్లాడుతూ... సమాజానికి అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, అలాగే అభివృద్ధి, సామాజిక సంక్షేమ పథకాలకు కాపలాదారులుగా నిలవడంలో జర్నలిస్టుల పాత్ర చాలా ముఖ్యమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు..
అనంతరం ప్రెస్ క్లబ్ గౌరవ ఆధ్యక్షులు సందూర్ వార్ హన్మండ్లు, ఉపాధ్యక్షులు శివాజీ అప్పా,ప్రధాన కార్యదర్శి కర్రెవార్ బాలాజీ, కార్యదర్శి ఆకుల పాండు, కోశాధికారి నగేష్ పాలేకర్ లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, వైస్ చైర్మన్ పరమేశ పటేల్, సోసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ హనుమాన్ మందిర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, మండల జర్నలిస్టులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా శంకర్ పల్లిలో రక్తదాన శిబిరం నిర్వహించిన బిజెపి నాయకులు......



శంకర్‌పల్లి శుభోదయం ప్రతినిధి ప్రవీణ్ (శుభోదయం న్యూస్): భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బుధవారం బిజెపి నాయకులు శంకర్ పల్లి పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా దేశ అభివృద్ధికి పాటుపడుతున్న మహానీయుడని కొనియాడారు. సింధూర ఆపరేషన్ చేపట్టి భారతదేశం యొక్క తడాఖాను పాకిస్థాన్ కు చూపించారని చెప్పారు. నరేంద్ర మోడీ 100 సంవత్సరాలు జీవించి దేశానికి మరిన్ని సేవలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, చేకూర్త కృష్ణారెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రాములు గౌడ్, జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, మాజీ ఏఎంసీ చైర్మన్ దేవుని పరమేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్, మండల బిజెపి అధ్యక్షులు లీలావతి భయానంద్, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొడకంచిలో ఆకస్మాత్తుగా పాడి ఆవు మృత్యువాత



జిన్నారం:(శుభోదయం న్యూస్): జిన్నారం మున్సిపాలిటీ కొడకంచి గ్రామ పరిధిలోని సోలక్పల్లి శ్రీనివాస్ తండ్రి కిష్టయ్య నిరుపేద కుటుంబానికి చెందిన రైతు పాడి ఆవు అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది. పశువుల ఆసుపత్రి వెటర్నరీ వైద్యులు వచ్చి పరిశీలించగా అప్పటికే కొన ఊపిరితో కొట్టుమిట్టులాడుతూ మృతి చెందింది. పశువైద్యుల వివరాల ప్రకారం విషపూరితమైన పురుగు ముడితే ఇలా అకస్మాత్తుగా మరణించే అవకాశం ఉంటుంది వారు వెల్లడించారు. రైతు కుటుంబం 75000 వేల ఖరీదు ఉంటుందని తెలిపారు. గత కొంతకాలంగా పాడి పశువుల వ్యాపారంపై కుటుంబం ఆధారపడి ఉందని కన్నీరు మున్నీరవుతూ రోదించారు. ఆపత్కాలంలో ఉన్న కుటుంబాన్ని ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని స్థానికులు తెలిపారు.

# జిన్నారం మునిసిపల్ లో సెప్టెంబర్ 17, జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకలు





జిన్నారం(శుభోదయం న్యూస్): జిన్నారం మునిసిపల్ లో జరిగిన సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన మునిసిపల్ కమిషనర్ తిరుపతి హాజరైన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, శివరాజ్, ప్రభాకర్ రెడ్డి, కదీర్, నరేందర్, కృష్ణ, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్, శ్రీధర్ గౌడ్, రామకృష్ణ, భీమ్ రావు,శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రమేష్,శాంతవర్మ రెడ్డి, శ్రీకాంత్, గణేష్, శ్రీనివాస్, బాలేష్, అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ తిరుపతిని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా శాల్వాతో సన్మానం చేశారు.

## జిన్నారం వన దుర్గామాత నవరాత్రులకు 50 వేల రూపాయలు అందచేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సి జి ఆర్ ట్రస్ట్ అధినేత చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల(శుభోదయం న్యూస్): జిన్నారం మండలం జిన్నారంలో వనదుర్గ మాత నవరాత్రి ఉత్సవం సందర్భంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి నీ కలిసి ఘనంగా సన్మానించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాలకు దైవ భక్తితో తనకు తోచిన సహకారంగా 50వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని ఎల్లవేళలా మన ఆచారాలు సంప్రదాయాలు కొనసాగించాలని చిన్న నుంచి పెద్దవారికి అందరికీ దైవభక్తి కలిగించే విధంగా ఉండాలని అందరికీ దుర్గామాత ఆశీస్సులు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మంద రమేష్,శ్రీధర్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, అంజిరెడ్డి, చంద్రారెడ్డి, సందీప్, బాల చారి, మహేందర్ గౌడ్, అశోక్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## బాన్సువాడ అసెంబ్లీ కో కోఆర్డినేటర్ గా - తిరుమల్ రెడ్డి.

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ లను నియమించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం. బాన్సువాడ అసెంబ్లీ కో కోఆర్డినేటర్ గా ర్యాల తిరుమల్ రెడ్డి నీ నియమించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు సోషల్ మీడియా లో కాంగ్రెస్ పార్టీ చేసే అభివృధి పనులకు ప్రజలకు చేరవేసే విధంగా కష్టపడి నా పైన నమ్మకం తో ఈ బాధ్యతను అప్పగించిన పోచారం భాస్కర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు



# గద్వాల ప్రజాపాలన వేదికపై ఉద్రిక్తత.

## . గ్రంథాలయ చైర్మన్ ఆవేశం!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : తెలంగాణ ప్రజపాలన దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేదిక పైకి తనను పిలువలేదని జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు వేదిక పైన వున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు, ఢిల్లీ రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డితో పాటు, జిల్లా అధికారులతో వాగ్వాదానికి దిగారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తుండగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జితేందర్ రెడ్డి పతాకావిష్కరణ చేయగా అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం కాగా వేదిక పైకి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అయిన తనను వేదిక పైకి ఆహ్వానించకుండా అవమానించారని, గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ పిలిసి జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను కావాలని అవమానించడం సరైనది కాదంటూ జిల్లా అధికారులతో, ముఖ్య అతిథితో వాగ్వాదానికి దిగారు. వెంటనే పోలీసులు అప్రమత్తమై నీలి శ్రీనును పక్కకు లాకెళ్లారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.!!



# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు!!

**జాతీయ జెండాను ఆవిష్కరించిన తెలంగాణ ఢిల్లీ అధికార ప్రతినిధి, రాష్ట్ర సలహాదారులు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ !!**

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఢిల్లీ అధికార ప్రతినిధి ప్రభుత్వ సలహాదారుడు ఏపీ జితేందర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు , జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్. ,జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు అడిషనల్ కలెక్టర్ తెలంగాణ ప్రజా పాలన పురస్కరించుకొని జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు.బాల భవన్,నాట్య మయూరి నృత్య శిక్షణ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మెమెంటో లు అందజేశారు అనంతరం విద్యార్థులకు ఢిల్లీ అధికార ప్రతినిధి ఎమ్మెల్యే కలెక్టర్ బహుమతులు అందజేశారు

ఢిల్లీ అధికార ప్రతినిధి ప్రభుత్వ సలహాదారులు మాట్లాడుతూ.....

గౌరవ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సత్యం పది సెప్టెంబర్ 17 ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నిర్వహిస్తూ ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మేరకు అభయ హస్తంగా హామీలను ఒక్కొక్కటి అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించడం జరిగింది. ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన రేషన్ కార్డుల పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా 2024 జూలై 14న ప్రారంభించామని తెలిపారు. పదేళ్ల తరువాత మళ్లీ ప్రజల చేతిలోకి రేషన్ కార్డులు చేరడంతో రేషన్ షాపుల వద్ద ఉత్సాహం నెలకొన్నదని అన్నారు.పేదల ఆహార భద్రతకు భరోసాగా నిలిచిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ స్ఫూర్తితో ఉగాది పండుగ నుంచే ప్రభుత్వం సన్నబియ్యం ఉచిత పంపిణీని ప్రారంభించిందని వివరించారు.జిల్లాలో ఈ సంవత్సరం 1,81,352 రేషన్ కార్డుదారులకు 4 వేల 58 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయించామని చెప్పారు.రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి,48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు.రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు.2024-25 యాసంగి సీజనులో జిల్లాలో ఏర్పాటు చేసిన 75 కొనుగోలు కేంద్రాల ద్వారా 14,987 మంది రైతుల నుండి 95,378 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి,221 కోట్ల 27 లక్షల రూపాయలు చెల్లించామని వివరించారు.సన్న రకం వరికి క్వింటాల్‌కు ?500 బోనస్ కింద జిల్లాలో 88,698 మెట్రిక్ టన్నుల వరికి 44 కోట్ల 34 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.గృహజ్యోతి పథకం ద్వారా జిల్లాలో 9,96,562 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించగా,ప్రభుత్వం 25 కోట్ల 93 లక్షల 41 వేల రూపాయలు సబ్సిడీ ఇచ్చిందని తెలిపారు.మహాలక్ష్మీ పథకం ద్వారా 95,434 కుటుంబాలకు ?500కే గ్యాస్ సిలిండర్ అందించి 8 కోట్ల 2 లక్షల 57 వేల రూపాయలు సబ్సిడీ అందజేసినట్లు తెలిపారు.రైతు రుణమాఫీ పథకంతో 58,113 మంది రైతుల పంట రుణాలను 513 కోట్ల 99 లక్షల రూపాయలు మాఫీ చేయడం ద్వారా రాష్ట్రం కొత్త చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు 12,000 రూపాయిలు సాయం అందిస్తూ,2025-26 వానాకాలం సీజనులో జిల్లాలో 1,69,299 మంది రైతుల ఖాతాల్లో 268 కోట్ల 84 లక్షల రూపాయలు



జమ చేశామని తెలిపారు.ఆడబిడ్డలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పించడంతో జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్లు 78 లక్షల 38 వేల మహిళలు ప్రయోజనం పొందారని,దీనివల్ల వారికి 82 కోట్లు 47 లక్షల 89 వేల రూపాయల లబ్ధి చేకూరిందని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందజేస్తూ జిల్లాలో 59,505 పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందించామనీ,దీని కోసం సంవత్సరానికి 42 కోట్ల 80 లక్షల రూపాయలను సబ్సిడీగా చెల్లిస్తున్నామని తెలిపారు.తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి,దీని కోసం 22 వేల 500 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు , అధికారులు పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నడిగడ్డ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం..

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన..నడిగడ్డ హక్కుల పోరాట జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : గద్వాల: జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాచరిక పాలన నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలన దశకు పరివర్తన చెందిన రోజు, భారతదేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు నేడు తెలంగాణ విమోచన దినంగా ప్రకటించబడిందని అన్నారు. నిజం నిరంకుశత్వాన్ని రజాకారుల దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాణ స్వాతంత్ర సాధనకోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణ త్యాగాలు చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు, మల్దకల్, ధరూర్ మండల అధ్యక్షులు విష్ణు, గోవిందు, నాయకులు చిన్న రాముడు, మల్దకల్, మునెప్ప, కేపీ.రామకృష్ణ, బీసన్న తదితరులు పాల్గొన్నారు.!!

## భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా డి.కె.బంగ్లాలో రక్త శిబిరాలు,...



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల పరిధిలోని అమరవాయి సద్దలోనిపల్లి గ్రామాల బిజెపి అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్తనూరు కృష్ణయ్య, గిరిని జయన్న,గౌళ్ళ కేశవులు, అమరవాయి మురళీ ధర్ రెడ్డి ,జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజ నేయులు,మల్దకల్ మండల బిజెపి అధ్యక్షుడుతిరుపతిరెడ్డి,గద్వాలనియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేసిన బలిగెర శివారెడ్డిలు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని భావించి ప్రతి ఒక్కరు బ్లడ్ ఇవ్వడం జరిగింది.ఆపదలో ఉన్నప్పుడు ఆదుకో వడమే ప్రణదానం అనే భావాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టు కోవాలని.. ఈ రక్త శిబిరాలు ఏర్పాటు చేశారు.!!

## జెడ్పి మాజీ చైర్పర్సన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు!!

**జాతీయ జెండా ఆవిష్కరించిన జెడ్పి మాజీ చైర్పర్సన్ గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరితమ్మ**



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జెడ్పి మాజీ చైర్పర్సన్ గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరితమ్మ : మాట్లాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు స్వాతంత్రం రాక నిజాం పాలనలో మగ్గిపోతున్న సందర్భంలో అప్పటి ప్రధానమంత్రి శ్రీ. జవహార్ లాల్ నెహ్రూ నేతృత్వంలో అప్పటి హెూంమంత్రి శ్రీ. సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన నిజాం పాలనపై, రజాకర్ల దురాగతాలపై సైనిక చర్యగా జరిపి, యుద్ధంలో నిజాం ను ఓడించి తెలంగాణకు కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛ స్వాతంత్రాలు ప్రసాదించిందని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వారితో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాజ మాజీ కాన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.!!

## మద్నూర్ సహకార సంఘంలో ప్రజాపాలన దినోత్సవం



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్:సెప్టెంబర్ 17 (శుభోదయం న్యూస్) కామారెడ్డి జిల్లా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్నూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం ఆవరణలో బుధవారం సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఆయన మాట్లాడుతూ...ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేస్తూ,తెలంగాణ బాణిస సంకెళ్ళు తెంచిన చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న ఆవిష్కృతమైంది.రాచరిక పాలన అంతమై ప్రజాస్వామ్య వ్యవస్థానం ప్రారంభమైంది. తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా ప్రజా పాలనలో జీవించే హక్కును సాధించుకున్న చారిత్రాత్మక ఘట్టాన్ని ఈ దినోత్సవం అందరికీ గుర్తు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ మార్కెట్ చైర్మన్ సౌజన్య రమేష్ వైస్ చైర్మన్ పరమేశ్ పటేల్ హనుమాన్లు స్వామి కార్యదర్శి జోలిగే వార్ బాబు పటేల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ బీఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్:సెప్టెంబర్ 17 (శుభోదయం న్యూస్)కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ ఆధ్వర్యంలో డోంగ్లి మండలం మొఘ గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మద్నూర్ ఎ ఏం సి వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, ఉప సర్పంచ్ నగేష్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగ్రామ్ పటేల్, సుధాకర్ గౌడ్, సాయి పటేల్,కాంగ్రెస్ నాయకులు తదితరులు వున్నారు

## బీర్కూర్ లో ఘనంగా ప్రధాని మోదీజీ జన్మదిన వేడుకలు



బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):భరతమాత ముద్దుబిడ్డ దేశ ప్రధాని దామోదర్ దాస్ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రంలో రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీర్కూర్ బిజెపి మండల అధ్యక్షులు నాగేల్ల సాయికిరణ్ ప్రధాన కార్యదర్శి యోగేష్ మండల ఉపాధ్యక్షులు రాము హనుమాన్లు, వడ్ల బసవరాజ్ ,బిజెపి సీనియర్ నాయకులు పోచి గోండ ,కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్, లింగాపురం రవి,బిజెపి నాయకులు పండరి ,నగేష్, ప్రవీణ్ , కార్యకర్తలు సందీప్, వెంకట్ ,శ్రావణ్, జగదీష్

## ప్రత్యేక రాష్ట్రసాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్ :సెప్టెంబర్ 17 (శుభోదయం న్యూస్)కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో బుధవారం జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గ సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్నరు. ఆయన మాట్లాడుతూ... సమాజానికి అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అందించడంలో, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, అలాగే అభివృద్ధి, సామాజిక సంక్షేమ పథకాలకు కాపలాదారులుగా నిలవడంలో జర్నలిస్టుల పాత్ర చాలా ముఖ్యమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు..అనంతరం ప్రెస్ క్లబ్ గౌరవ ఆధ్యక్షులు సందూర్ వార్ హన్మండ్లు,



ఉపాధ్యక్షులు శివాజీ అప్పా,ప్రధాన కార్యదర్శి కర్రెవార్ బాలాజీ, కార్యదర్శి ఆకుల పాండు, కోశాధికారి నగేష్ పాలేకర్ లను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్, వైస్ చైర్మన్ పరమేశ్ పటేల్, సోసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ హనుమాన్ మందిర్ ఆలయ చైర్మన్ రామ్ పటేల్, మండల జర్నలిస్టులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్:సెప్టెంబర్ 17 ( శుభోదయం న్యూస్) కామారెడ్డి జిల్లా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జుక్కల్ మండల కేద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జాతీయ జెండా ఆవిష్కరించారు.. ఆయన మాట్లాడూతూ...ఎందరో మహనీయుల త్యాగఫలం వల్ల రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో తెలంగాణ విలీనమైన శుభదినం రోజున జరుపుకుంటున్న "ప్రజా పాలన



దినోత్సవం" సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుభాకాంక్షలు తెలియజేశారు..ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందనిప్రజా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష, వారి ఆలోచన.. ఇది నాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి అని పేర్కొన్నారు..తెలంగాణ అంటే త్యాగం.. ఆనాటి సాయుధ పోరాటంలో అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఘన నివాళి అర్పించారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విశ్వకర్మ అందరికి మార్గదర్శకం

బీర్కూర్,మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ పట్టణ కేంద్రం లోని రామాలయం లో విశ్వకర్మ జయంతి నీ ఘనంగా నిర్వహించారు. విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యం లో రామాలయం లోని విశ్వకర్మ జయంతి నీ పూల మాల వేసి ఘనంగా నిర్వహించారు. మియాపురం శశి కాంత్ మాట్లాడుతూ ప్రపంచానికి సృష్టికర్త,శిల్పకళా నిపుణుడు,వాస్తు శాస్త్ర పితామహుడు,విశ్వకర్మ మహర్షి మనందరికీ మార్గదర్శకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో విశ్వబ్రాహ్మణులు వడ్ల బస్వరాజ్,సంతోష్,రమేష్,అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

